# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

ఆదివారం, ఫిబ్రవరి 11, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## గవర్నర్ ఏమీ రబ్బరు స్టాంపు కాదు!

- విచక్షణాధికారం వినియోగించే హక్కు ఉంది
- హైకోర్టుకు నివేదించిన గవర్నర్ కార్యాలయం
- ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాల తిరస్కరణపై కొనసాగిన వాదనలు
- విచారణ 12కు వాయిదా



హైదరాబాద్: 'మంత్రిమండలి పంపిన సిఫార్సుల్ని యథాతథంగా ఆమోదించ డానికి గవర్నర్ ఏమీ రబ్బరు స్టాంపు కాదు. మంత్రిమండలి నిర్ణయాలు రాజ్యాంగ విరుద్ధమైతే వెనక్కిపంపే అధికారం గవర్నర్‌కు ఉంది' అని గవర్నర్ కార్యాలయం తరఫు న్యాయవాది - మిగతా 2వ పేజీలో

# సక్షేమం గ్యారెంటీ

## ఆరు హామీలు, సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం



- కేంద్ర గ్రాంట్ల అంచనాల్లో రూ.20 వేల కోట్ల తగ్గింపు
- పన్నేతర రాబడి రూ.20 వేల కోట్లు సాధించాలని లక్ష్యం
- ఆదాయ, వ్యయాలపై వాస్తవిక అంచనాలతో ఓటాన్ ఎకౌంట్
- గత బడ్జెట్ కన్నా రూ.15 వేల కోట్ల తగ్గింపు

రాష్ట్రంలో ప్రజాపాలన సాగిస్తామని చెబుతున్న కొత్త ప్రభుత్వం అందుకు తగ్గట్లుగానే సంక్షేమ రంగానికి ఓటాన్ ఎకౌంట్‌లో అధిక ప్రాధాన్యమిచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలకు, సంక్షేమ పథకాలకు అత్యధిక నిధులు కేటాయించింది. ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో శనివారం ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టారు. రాష్ట్రం మొత్తం రెవెన్యూ రాబడులు రూ.2.05 లక్షల కోట్లలో 25 శాతం(రూ.53,196 కోట్లు) ఆరు గ్యారంటీలకు ప్రభుత్వం కేటాయించింది. ఈ కేటాయింపులు గత బడ్జెట్‌లో లేనివి. వీటికి అధికంగా నిధులు కేటాయించినప్పటికీ.. ఇతర ప్రాధాన్య రంగాలకూ పెద్దపీట వేసింది. గ్యారంటీ హామీల తరవాత గ్రామీణాభివృద్ధి - పంచాయతీరాజ్‌శాఖ, సాగునీటి పారుదల, విద్యుత్ శాఖలకు కేటాయింపుల్లో ప్రాధాన్యమిచ్చింది. ఈ మూడు రంగాలకు గత బడ్జెట్ కన్నా నిధుల కేటాయింపులు పెరిగాయి. గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలకు నిధుల కేటాయింపులు భారీగా చూపినా ఖర్చు చేయలేదని, రాష్ట్ర రాబడులను వాస్తవాలకు దగ్గరగా అంచనా వేసి.. దానికి అనుగుణంగా - 2వ పేజీలో

### త్వరలోనే గృహజ్యోతి..

రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి ద్వారా అర్హులైనవారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించేందుకు ముందడుగు వేశాం. గృహజ్యోతికి త్వరలోనే విధివిధానాలను రూపొందించి అమలుచేస్తాం. మహాలక్ష్మి, రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత, యువ వికాసం హామీల అమలుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. రైతు, యువ, ఎస్సీ-ఎస్టీ, బీసీ, మైనార్టీ డిక్లరేషన్లను అమలుచేస్తాం. రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసి భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

– ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క

## సాగుభూమికే రైతు భరోసా

- రైతు రుణమాఫీ తప్పకుండా చేస్తాం
- అమరుల జ్యోతి, నూతన సచివాలయం, అంబేడ్కర్ విగ్రహ నిర్మాణాలపైనా విచారణ
- మీడియాతో ఇష్టాగోష్ఠిలో రేవంత్‌రెడ్డి

**మొత్తం బడ్జెట్ రూ. 2,75,891 కోట్లు**

(రూ.కోట్లలో)

| రెవెన్యూ వ్యయం | మూలధన వ్యయం | ద్రవ్యలోటు | రెవెన్యూ మిగులు |
|---|---|---|---|
| 2,01,177 | 29,669 | 53,227 | 4,424 |



**కేటాయింపులు (రూ. కోట్లలో..)**

| | |
|---|---|
| ఆరు గ్యారంటీలకు | 53,196 |
| గ్రామీణాభివృద్ధి | 40,080 |
| సాగు నీటి రంగానికి | 28,024 |
| ఎస్సీ సంక్షేమ శాఖకు | 21,874 |
| విద్యారంగానికి | 21,389 |
| వ్యవసాయానికి | 19,746 |
| విద్యుత్ డిస్కంలకు | 16,825 |
| ఎస్టీ సంక్షేమ శాఖకు | 13,313 |
| పురపాలక శాఖకు | 11,692 |
| వైద్య రంగానికి | 11,500 |
| బీసీ సంక్షేమ శాఖకు | 8,000 |
| గృహ నిర్మాణ రంగానికి | 7,740 |
| పరిశ్రమల శాఖకు | 2,543 |
| గృహ జ్యోతికి | 2,418 |
| మైనారిటీ శాఖకు | 2,262 |
| బీసీ గురుకులాలకు | 1,546 |
| ఎస్సీ, ఎస్టీ గురుకులాలకు | 1,250 |
| మూసీ ప్రాజెక్టుకు | 1,000 |
| ఐటీ శాఖకు | 774 |
| టీపీఎస్ ఏర్పాటుకు | 500 |

## హామీలపై చేతులెత్తేశారు

- చట్టం చేస్తామన్నారు..ప్రస్తావనే లేదు
- కౌలు రైతులకు మొండిచెయ్యి
- నిరుద్యోగుల ఊసే లేదు
- అన్ని వర్గాలకు క్షమాపణ చెప్పాలి
- మాజీ మంత్రి హరీశ్‌రావు



శాసనసభ సాక్షిగా కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేయలేమని ప్రభుత్వం చేతులెత్తేసిందన్నారు. సర్కారు ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతులు, నిరుద్యోగులు, మహిళలు.. అన్ని వర్గాలను తీవ్ర నిరాశపరిచిందని పేర్కొన్నారు. - హైదరాబాద్ 2లో

## ఈ బడ్జెట్‌తో మోసం బయటపడింది

- కేసీఆర్‌ది అంకెల గారడీ
- కానీ కాంగ్రెస్‌ది అంకెలతో పాటు
- మాటల గారడీ.. హామీలు
- అమలుచేయకుండా
- తప్పించుకునే కుట్ర
- రాష్ట్ర బడ్జెట్‌పై కిషన్ రెడ్డి ధ్వజం



కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో రాష్ట్రానికి ఆ పార్టీ చేసిన మోసం బయటపడిందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ పాలన అంకెల గారడీ అయితే.. కాంగ్రెస్‌ది అంకెలతో పాటు మాటల గారడీ సర్కార్ అని విమర్శించారు. 2లో

## అదనంగా రూ.1.25 లక్షల కోట్లు కావాలి

- ఈ బడ్జెట్‌లో కేటాయించింది రూ.53 వేల కోట్లే
- కేసీఆర్‌ను తీస్‌మార్ ఖాన్ లే ఏమీ
- చేయలేకపోయారు...
- బుడ్డర్‌ఖాన్ నీవెంత
- సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఫైర్



ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇ చ్చిన 420 హామీలు నెరవేరాలంటే అదనంగా రూ.1.25 లక్షల కోట్లు అవసరమని, ఇప్పుడు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ లో రూ.53 వేల కోట్లు కేటాయించారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధ్యక్షతన శనివారం సికింద్రాబాద్‌లోని ఎస్వీఐటీ ఆడిటోరియంలో సనత్‌నగర్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం జరిగింది. కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 'మహాలక్ష్మి పథకంలో భాగంగా అర్హులైన మహిళలు 1.67 కోట్ల మంది ఉన్నారు. -రాంగోపాల్‌పేట 2లో



# సంక్షేమం గ్యారంటీ!

(మొదటి పేజీ తరువాయి)

ఓటాన్ ఎకౌంట్‌లో నిధులు కేటాయించినట్లు సర్కారు తెలిపింది. ప్రస్తుత బడ్జెట్ మొత్తం రూ.2.90 లక్షల కోట్లుండగా.. అందులో రూ.15 వేల కోట్లకు పైగా తగ్గించి ఓటాన్ ఎకౌంట్‌ను రూ.2.75 లక్షల కోట్లకే రూపొందించినట్లు వివరించింది. రాష్ట్రాల్లో ప్రవేశపెట్టే బడ్జెట్లలో గత పద్దులో పేర్కొన్న మొత్తం కన్నా తగ్గించడం అరుదు. కానీ, గత బడ్జెట్‌లో వేసిన అంచనాల మేరకు ఆదాయం రానందువల్ల కొత్త బడ్జెట్‌ను వాస్తవానికి దగ్గరగా రూపొందించామని ఆర్థికశాఖ తెలిపింది. వాస్తవానికి దగ్గరగా బడ్జెట్‌ను రూపొందిస్తే పథకాలకు కేటాయించిన నిధులు పూర్తిగా వ్యయమవుతాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

### కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లపై ఆశల్లేక..

రాష్ట్ర ఆదాయానికి కీలక వనరుగా భావించే కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లపై రాష్ట్ర ప్రభుత్వం ఆశలు తగ్గించుకుంది. కేంద్రం నుంచి గ్రాంట్ల రూపంలో పెద్దగా నిధులు రాకపోవడంతో.. కొత్త బడ్జెట్‌లో ఈ పద్దు కింద వచ్చే ఆదాయాన్ని రూ.21 వేల కోట్లకు తగ్గించింది. గత బడ్జెట్‌లో ఇది రూ.41 వేల కోట్లు ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సర(2023-24) బడ్జెట్‌లో కేంద్రం నుంచి రూ.41 వేల కోట్ల వరకూ గ్రాంట్ల రూపంలో నిధులు వస్తాయని గత ప్రభుత్వం పేర్కొంది. కానీ, ఇప్పటివరకూ కేవలం రూ.13,953 కోట్లే వచ్చాయి. గతేడాది(2022-23) రూ.13,179 కోట్లే వచ్చాయి. కేంద్రం పెద్దగా నిధులు విడుదల చేయనప్పుడు ఈ పద్దు కింద అధికంగా నిధులు వస్తాయని బడ్జెట్‌లో చూపడం ఎందుకని కొత్త ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలోనే వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ.21,075 కోట్లే వస్తాయని అంచనా వేశారు. ఈ పద్దు కింద గత బడ్జెట్‌తో పోలిస్తే ఏకంగా రూ.20 వేల కోట్లు తగ్గించేయడం వల్లనే మొత్తం బడ్జెట్ కూడా గత బడ్జెట్ రూ.2.90 లక్షల కోట్లతో పోలిస్తే రూ.2.75 లక్షల కోట్లకు తగ్గిందని తెలుస్తోంది.

### భూముల అమ్మకంపై ఆశలు

రాష్ట్ర ఆదాయంలో పన్నులపై వచ్చే రాబడితో పాటు కేంద్ర గ్రాంట్లు, పన్నేతర రాబడి అత్యంత కీలకం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పన్నేతర రాబడి కింద రూ.22,808 కోట్లు వస్తాయని అంచనా వేయగా.. అంతే మొత్తం వచ్చింది. ఔటర్ రింగ్ రోడ్డు వేలం, మద్యం టెండర్ల వేలం వంటి వాటి వల్ల లక్ష్యాన్ని సాధించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది ఈ పద్దు కింద రూ.20,658 కోట్లు సాధించాలన్న లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించింది. భూముల అమ్మకం ద్వారా ఈ మొత్తం సమకూరేందుకు అవకాశం ఉందని అంచనా వేస్తోంది.

### పన్నుల ద్వారా పెరుగుతున్న రాబడి

జీఎస్టీ, అమ్మకపు పన్ను, ఎక్సైజ్ సుంకాల రాబడి క్రమంగా పెరుగుతోంది. పన్నులపై గతేడాది (2022-23)లో రూ.1.06 లక్షల కోట్లు, ఈ ఏడాది రూ.1.18 లక్షల కోట్ల రాబడి రాగా.. వచ్చే ఏడాది(2024-25లో) ఏకంగా రూ.1.38 లక్షల కోట్లకు పైగా వస్తుందని ఓటాన్ ఎకౌంట్‌లో పేర్కొన్నారు. పన్నుల రాబడి రూ.20 వేల కోట్లు పెరగడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. కేంద్ర పన్నుల్లో రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద వచ్చే సొమ్ము కూడా గతేడాది రూ.19,668 కోట్లుండగా.. ఈ ఏడాది రూ.23,216 కోట్లు దాటింది. వచ్చే ఏడాది రూ.25,639 కోట్లకు చేరుతుందని తాజా అంచనా.

**మొత్తమ్మీద రాష్ట్ర రెవెన్యూ రాబడి గతేడాది రూ.1.59 లక్షల కోట్లుండగా.. ఈ ఏడాది మరో రూ.18,822 కోట్లు పెరిగి రూ.1.78 లక్షల కోట్లు దాటినట్లు ప్రభుత్వం తెలిపింది. ఇదే ఒరవడితో వచ్చే ఏడాది మరో రూ.27 వేల కోట్లకు పైగా పెరిగి రూ.2.05 లక్షల కోట్లకు చేరుతుందని వెల్లడించింది. రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి (జీఎస్‌డీపీ), వార్షిక ఆదాయం.. భారీగా పెరుగుతుండటంతో ఆరు గ్యారంటీ హామీలు, సంక్షేమ పథకాలను అమలు చేయడానికి నిధుల కొరత ఉండదని ప్రభుత్వం భావిస్తోంది. కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లు తప్ప మిగతా ఆదాయాలన్నీ పెరుగుతున్నందువల్ల గ్యారంటీ హామీల అమలుకు, సంక్షేమ పథకాలకు నిధుల లోటు ఉండదని ధీమాగా ఉంది.**

### భారీగా పెరిగిన ఆర్థిక ద్రవ్యలోటు

రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్న రాబడులు, వ్యయాలకు మధ్య అంతరం అంతకంతకూ పెరుగుతుండటంతో ఆర్థిక ద్రవ్యలోటూ పెరుగుతోంది. గతేడాది ఆర్థిక ద్రవ్యలోటు రూ.32,556.50 కోట్లుండగా.. ఈ ఏడాది రూ.33,785.83 కోట్లకు, వచ్చే ఏడాది ఏకంగా రూ.53,227.82 కోట్లకు పెరుగుతుందని ఓటాన్ ఎకౌంట్‌లో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం భారీగా రుణాలు సేకరించాల్సిన పరిస్థితి నెలకొంది. ద్రవ్యలోటును అధిగమించేందుకు.. వచ్చే ఏడాది రూ.68,585 కోట్ల రుణాలు సేకరిస్తే రాష్ట్ర ఆదాయం రూ.2,74,186.71 కోట్లకు చేరుతుంది. అయితే ఖర్చులు రూ.2,75,890.69 కోట్లు ఉండనుండటంతో రూ.1703.97 కోట్ల లోటు ఏర్పడుతుంది.

## ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్ సమగ్ర స్వరూపం

(అంకెలు రూ.కోట్లలో)

| అంశం | 2022-23 వాస్తవ గణాంకాలు | 2023-24 సవరించిన అంచనా | 2024-25 బడ్జెట్ అంచనా |
|---|---|---|---|
| **I. రెవెన్యూ రాబడులు** | 1,59,350.30 | 1,78,172.95 | 2,05,601.50 |
| కేంద్ర పన్నుల్లో వాటా | 19,668.15 | 23,216.52 | 25,639.84 |
| పన్ను ఆదాయం | 1,06,948.94 | 1,18,195.10 | 1,38,228.07 |
| పన్నేతర ఆదాయం | 19,554.00 | 22,808.31 | 20,658.44 |
| గ్రాంట్లు | 13,179.21 | 13,953.02 | 21,075.15 |
| **2. మూలధన వసూళ్లు** | 45,143.40 | 47,175.68 | 68,585.21 |
| బహిరంగ మార్కెట్ రుణాలు | 40,150.00 | 40,615.68 | 59,625.21 |
| కేంద్రం నుంచి రుణాలు | 2,500.98 | 1,500.00 | 3,900.00 |
| ఇతర రుణాలు | 1,409.98 | 1,000.00 | 1,000.00 |
| డిపాజిట్లు తదితరాలు | 453.55 | 4,000.00 | 4,000.00 |
| రుణాలు, అడ్వాన్సులు | 628.84 | 60.00 | 60.00 |
| **3. అంతర్రాష్ట్ర సర్దుబాటు** | - | - | - |
| **(1+2+3) మొత్తం రాబడులు** | 2,04,493. 70 | 2,25,348.63 | 2,74,186.71 |
| రెవెన్యూ వ్యయం | 1,53,406.65 | 1,69,141.47 | 2,01,177.50 |
| అందులో వడ్డీల చెల్లింపు | 21,821.21 | 22,407.67 | 22,751.82 |
| మూలధన వ్యయం | 17,880.58 | 24,178.02 | 29,669.14 |
| రుణాలు, అడ్వాన్సుల చెల్లింపు | 21,248.41 | 18,699.29 | 28,042.68 |
| పాత బాకీల చెల్లింపు | 8,336.00 | 9,341.17 | 13,117.60 |
| కేంద్ర రుణాల చెల్లింపు | 515.73 | 427.16 | 397.66 |
| ఇతర రుణాల చెల్లింపు | 3,135.36 | 2,837.76 | 3,486.10 |
| మొత్తం వ్యయం | 2,04,522.73 | 2,24,624.87 | 2,75,890.69 |

## సాగు భూమికే రైతు భరోసా

**హైదరాబాద్:** సాగు చేస్తున్న భూములకు తప్పకుండా రైతు భరోసా పథకాన్ని అందజేస్తామని, దీనిపై పరిమితి లేదని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అదే సమయంలో జాతీయ రహదారుల కింద, ఇళ్ల స్థలాలకు పోయిన భూములకు, గుట్టలు, రాళ్లురప్పలు ఉన్న, చెట్లు మొలిచిన భూములకు ఈ పథకం వర్తించదన్నారు. అసెంబ్లీలోని తన కార్యాలయంలో శనివారం సీఎం విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. “రైతులకు రుణమాఫీ తప్పకుండా అమలుచేస్తాం. మొత్తం రుణాన్ని రైతుల నుంచి ప్రభుత్వమే బదిలీ చేసుకొని, వారిని రుణ విముక్తి చేస్తాం. ఆ రుణాన్ని బ్యాంకులకు ప్రభుత్వం దఫాలుగా చెల్లిస్తుంది. దీనిపై బ్యాంకులతో సంప్రదింపులు జరుపుతున్నాం. మహిళలకు వడ్డీ లేని రుణాలను పూర్తి బడ్జెట్ ప్రవేశపెట్టేటప్పుడు పరిగణనలోకి తీసుకుంటాం. అమరుల స్మారక జ్యోతి, నూతన సచివాలయం, అంబేద్కర్ విగ్రహం నిర్మాణాల పైనా విచారణకు ఆదేశిస్తాం. 10 పైసల ఖర్చుకు రూ.10 పెడితే అర్థమేంటి? అది ఎంత అద్భుతమైనదైనా.. అందులో మోతాదుకు మించి తప్పిదాలు జరిగాయని తెలిసినప్పుడు అన్నింటిపైనా విచారణ జరుపుతాం. నివేదిక అనంతరం చర్యలు తీసుకుంటాం .

**అబద్ధాల నుంచి వాస్తవాల వైపు మార్పు:** అబద్ధాల ప్రాతిపదికన బడ్జెట్‌ను పెట్టదలచుకోలేదు. మొదటి రోజే అబద్ధం చెబితే.. దాన్ని కప్పిపుచ్చుకోవడానికి రోజూ 10 అబద్ధాలు చెప్పాల్సి వస్తుంది. తెలంగాణ అంటేనే అబద్ధానికి పర్యాయ పదంగా కేసీఆర్ మార్చారు. దేశంలో ఏ రాష్ట్రంలోనైనా బడ్జెట్ 95 శాతం కంటే ఎక్కువే విజయం సాధించింది. ఒక్క తెలంగాణలోనే ఇది గత పదేళ్లుగా 70-76 శాతం ఉంది. అబద్ధాలు చెప్పి మోసం చేసే పద్ధతి నుంచి మార్పు తీసుకువచ్చాం. 60 రోజుల్లోనే మా ఆర్థిక మంత్రి భట్టికి బడ్జెట్‌పై వాస్తవిక కోణంలో అంచనా వచ్చింది. పదేళ్లు అయినా బడ్జెట్‌పై కేసీఆర్‌కు సరైన అంచనా రాలేదంటే.. ఇక ఆయనకు దీర్ఘకాలం రాదనే అర్థం.

### ప్రభుత్వాలు ఆత్మహత్య చేసుకోవాల్సిన దుస్థితి

రైతులు అప్పులు చెల్లించలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు.. కేసీఆర్ ప్రభుత్వం చేసిన పనికి తర్వాతి ప్రభుత్వాలు ఆత్మహత్య చేసుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఆయన చేసిన అప్పులకు ఏటా రూ.16 వేల కోట్ల వడ్డీ కట్టాల్సి ఉంది. 70-80 శాతం పూర్తయిన ప్రాజెక్టులను.. ‘ఎ’ కేటగిరి కింద తీసుకొని, యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి నీళ్లు అందిస్తాం. 40-50 శాతం పూర్తి చేయాల్సిన వాటిని సాధారణ ప్రక్రియలో భాగంగా ‘బి’ కేటగిరి కింద కొనసాగిస్తాం. కమీషన్ల కోసం టెండర్లు పిలిచిన వాటిని ‘సి’ కేటగిరి కింద రద్దు చేస్తాం.

**కేంద్ర నిధులను అడిగి మరీ తెచ్చుకుంటాం:** ప్రభుత్వ పథకాల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనేవి వేర్వేరుగా ఉండవు. రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే పథకాలు కేంద్రం అమలు చేస్తుంటే.. వాటిని స్వీకరించి అమలుచేయడానికి రాష్ట్రానికి హక్కు ఉంటుంది.

## గవర్నర్ ఏమీ రబ్బరు స్టాంపు కాదు!

(మొదటి పేజీ తరువాయి)

శుక్రవారం హైకోర్టుకు నివేదించారు. గతంలో తమ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలను గవర్నర్ తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ దాసోజు శ్రవణ్‌కుమార్, కుర్రా సత్యనారాయణలు దాఖలుచేసిన పిటిష˝న్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.అనిల్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. గవర్నర్ కార్యాలయం తరఫు సీనియర్ న్యాయవాది ఎస్.అశోక్ ఆనంద్‌కుమార్ వాదనలు కొన సాగిస్తూ రాజ్యాంగం కల్పించిన విచక్షణాధికారాన్ని వినియోగించుకునే హక్కు గవర్నర్‌కు ఉందన్నారు. అనాలోచితంగా తిరస్కరించారన్న ఆరోపణ సరికాదన్నారు. “గవర్నర్ విధుల నిర్వహణకు సంబంధించి ఎవరికీ జవాబుదారీగా ఉండాల్సిన అవసరం లేదు. గవర్నర్‌ను ప్రతివాదిగా చేర్చి ఆదేశాలు ఇవ్వజాలరు. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించి పేర్కొన్న అర్హతలు ఉన్నాయో లేవో గవర్నర్ పరిశీలించారు. తగిన అర్హతలు లేకపోవడంతో మంత్రిమండలి సిఫార్సులను తిరస్కరించారు. గవర్నర్ తిరస్కరణకు కారణాలను పేర్కొన్నందున వాటికి వివరణ ఇవ్వాల్సిన బాధ్యత మంత్రిమండలిపై ఉంది. ఇక్కడ పిటిషన్ వేయడానికి సరైన సమాచారం లేదు. గవర్నర్‌కు వ్యతిరేకంగా ఉత్తర్వులు అడిగారు” అని పేర్కొన్నారు. ధర్మాసనం జోక్యం చేసుకుంటూ ‘అయితే న్యాయసమీక్ష చేయరాదా?’ అని ప్రశ్నించింది. దీనిపై న్యాయవాది సమాధానమిస్తూ న్యాయసమీక్ష చేయవచ్చని అయితే ఆదేశాలు ప్రభుత్వానికి జారీచేయాలి గానీ గవర్నర్‌కు కాదన్నారు.

## హామీలపై చేతులెత్తేశారు

(మొదటి పేజీ తరువాయి)

ఆరు గ్యారంటీల అమలుకు సరిపడా నిధులు కేటాయించకుండా అన్ని వర్గాలను మోసం చేసిందని, అందుకుగాను వారందరికీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. నేతి బీరలో నెయ్యి ఎంత ఉంటుందో.. కాంగ్రెస్ మాటల్లో నిజం అంత ఉందని ఎద్దేవా చేశారు. శాసనసభలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్‌పై ఆయన స్పందించారు. సహచర భారాస ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ.. “బడ్జెట్ అన్ని వర్గాల వారిని తీవ్ర నిరాశపరిచింది. రైతులకిచ్చిన హామీలు నెరవేర్చాలంటే రూ.82 వేల కోట్లు కావాలి కానీ, వ్యవసాయానికి రూ.19,746 కోట్లు మాత్రమే కేటాయించారు. అందులో రూ.3వేల కోట్లు జీతాలే పోతాయి. మిగిలిన రూ.16 వేల కోట్లతో పంటల బీమా, రుణమాఫీ, రైతుభరోసా ఎలా అమలు చేస్తారు? ఒక్క రైతు భరోసాకే రూ.22 వేల కోట్లు కావాలి. కౌలు రైతులందరికీ రైతు బీమా చేస్తానని మొండిచెయ్యి చూపారు. వరికి రూ.500 బోనస్, నిరుద్యోగ భృతి ప్రస్తావన లేదు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.23 వేల కోట్లు అవసరమవుతాయి కానీ, రూ.7,740 కోట్లు మాత్రమే పెట్టారు. ఆరు గ్యారంటీలపై అసెంబ్లీలో చట్టం చేస్తామన్నారు.. ఇప్పటికీ దాని ప్రస్తావనే లేదు. రైతులకు 24 గంటల విద్యుత్ ఇస్తున్నట్లు చెప్తున్నారు కానీ ఎక్కడా 14- 16 గంటలకు మించి ఇవ్వడం లేదు. ఎక్కడిస్తు న్నారో వెళ్లి చూడటానికి నేను సిద్ధం. లాగ్ బుక్‌లు పరిశీలిద్దాం. ప్రభు త్వం జనవరి నెల ఆసరా పింఛన్లు ఎగ్గొట్టింది. ఉద్యోగులకు పీఆర్సీ, 3 డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి.. వాటి ప్రస్తావనే లేదు. ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు వేశామని సీఎం సభలో అబద్ధాలు చెప్పినందుకు ఆయనపై ప్రివిలేజ్ మోషన్ ఇవ్వాలి” అని హరీశ్‌రావు మండిపడ్డారు.

## అదనంగా రూ.1.25 లక్షల కోట్లు కావాలి

**రాంగోపాల్‌పేట(హైదరాబాద్):** ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు నెరవేరాలంటే అదనంగా రూ.1.25 లక్షల కోట్లు అవసరమని, ఇప్పుడు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ లో రూ.53 వేల కోట్లు కేటాయించారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధ్యక్షతన శనివారం సికింద్రాబాద్‌లోని ఎస్వీఐటీ ఆడిటోరియంలో సనత్‌నగర్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం జరిగింది. కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ‘మహాలక్ష్మి పథకంలో భాగంగా అర్హులైన మహిళలు 1.67 కోట్ల మంది ఉన్నారు. ఒక్కొక్కరికి రూ.2500 చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తే నెలకు రూ.4500 కోట్లు... సంవత్సరానికి రూ.54 వేల కోట్లు అవుతుంది. మిగతా పథకాలు ఎలా అమలు చేస్తారు. 100 రోజుల్లో హామీలు నెరవేర్చకపోతే వారి భరతం పడతాం. రుణమాఫీకే రూ.39వేల కోట్లు కావాలి. రైతుభరోసాకు రూ.24వేల కోట్లు కావాలి. ఇవన్నీ అమలు చేస్తే అదనంగా 1.25లక్షల కోట్లు అవసరం. 24 ఏళ్లలో కేసీఆర్‌ను ఖతం చేస్తాం అంటూ ఎంతోమంది తీస్మారా?న్‌లు వచ్చినా ఏమీ చేయలేకపోయారని, నీలాంటి బుడ్డర్‌ఖాన్‌లతో ఏమవుతుందని ఎద్దేవా చేశారు. కేఆర్ఎంబీకి కృష్ణా ప్రాజెక్టులను ధారాదత్తం చేస్తూ ఈ దద్దమ్మ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ ఈనెల 13వ తేదీన నల్లగొండలో తలపెట్టిన సభను విజయవంతం చేయాలని ఆయన కార్యకర్తలను కోరారు.

### కాళేశ్వరం కట్టింది మేము.. చూడాల్సింది మీరే

‘కాళేశ్వరం ప్రాజెక్టు ఓ అద్భుతం, దానిని కట్టింది మా ప్రభుత్వమే. కాళేశ్వరం గురించి కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలియని విషయాలు ఉంటే తెలుసుకోవచ్చు. కాళేశ్వరం కట్టిందే మేము.. అయితే చూడాల్సింది కాంగ్రెస్ పా ర్టీనే’అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణభవన్‌లో కేటీఆర్ తనను కలిసిన మీడియా ప్రతినిధులతో కీలక వ్యాఖ్యలు చేశారు. ‘ప్రాజెక్టులో ఏవైనా చిన్నచిన్న ఇబ్బందులు ఉంటే సరిచేయాలి. అందుకు అవసరమైన పూర్తి యంత్రాంగం ప్రభుత్వం వద్ద ఉంది. మేడిగడ్డ సమస్యను చూపుతూ మొత్తం ప్రాజెక్టు పూర్తిగా విఫలమైందనే కుటిల ప్రయత్నం చేయడం.. సూర్యుడి మీద ఉమ్మడం లాంటిదే. ప్రాజెక్టులో తప్పులు జరిగితే బయటపెట్టాలని, ఏ విచారణకైనా సిద్ధమేనని గతంలోనే పదులసార్లు చెప్పాం’అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## ఈ బడ్జెట్‌తో కాంగ్రెస్ మోసం బయట పడింది

ఇది తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ చేసిన దారుణ మోసం” అని మండిపడ్డారు. బడ్జెట్‌లో చేసిన ప్రతిపాదనలను చూస్తే.. కాంగ్రెస్ ఆరు గ్యారం టీల్లో రైతులకు ఇచ్చి న గ్యారంటీ.. ఇక అమలు కానట్టేన న్నారు. ‘సాగునీటి ప్రాజెక్టులకు కేటా యించిన నిధులు (రూ. 28 వేల కోట్లు) ఏమా త్రం సరిపోవు. గత ప్రభుత్వం చేసిన తప్పులనే ఈ ప్రభుత్వమూ చేస్తోంది. గత ప్రభుత్వంలో చేసిన అప్పులకు చెల్లించాల్సిన వడ్డీకి కూడా ఈ నిధులు సరిపోవు’అని వ్యాఖ్యానించారు.

**అసలు ‘రాజీవ్ ఆరోగ్య శ్రీ’అమలవుతుందా?:** బడ్జెట్‌లో వైద్యరంగానికి రూ.11వేల కోట్లు కేటాయించిన ప్రభుత్వం.. అసలు ‘రాజీవ్ ఆరోగ్య శ్రీ’ని తెలంగాణలో అమ లు చేస్తుందా? దీని కోసం ఎన్ని నిధులు అవసరం? ఎంత కేటాయిం చారు? అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. మైనారిటీల కు (15 శాతం జనాభాకి) రూ.2,200 కోట్లు కేటాయించిన ప్రభుత్వం.. 50 శాతానికి పైగా జనాభా ఉన్న బీసీల సంక్షేమానికి రూ.8 వేల కోట్లు మాత్రమే కేటాయించి బీసీలను మోసం చేసిందని విమర్శించారు. వ్యవసాయానికి రూ.19, 746 కోట్లు కేటాయిం చారని, మరి రైతుబంధు (భరోసా), రైతు రుణమాఫీ, పంట బీమా, రైతు బీమా, వడ్డీ లేని పంటరుణాలు, విత్తనాభివృద్ధి పరిస్థితి ఏమిటని నిలదీశారు.

# గీతమ్‌లో విజయవంతమైన ప్రమాణ-2024

## అలరించిన మూడు రోజుల సాంకేతిక-సాంస్కృతికోత్సవం

## మిన్నంటిన కోలాహలం




వాయిస్ టుడే న్యూస్ పటాన్చెరు: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో ఫిబ్రవరి 8 నుంచి 10వ తేదీ వరకు 'ప్రమాణ-2024' పేరిట నిర్వహించిన మూడు రోజుల సాంకేతిక- సాంస్కృతికోత్సవం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో వర్సిటీలోని విద్యార్థులు వివిధ రంగాలలో తమ ప్రతిభ, నై పుణ్యాలను ప్రదర్శించి, ప్రేక్షకుల మన్ననలను చూరగొన్నారు. ప్రమాణ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉపాసన కామినేని కొణిదెల, గౌరవ అతిథిగా విచ్చేసిన విశాఖ ఇండస్ట్రీస్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ జి. వంశీకృష్ణ ఫెస్ట్ ను లాంఛనంగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. లింగ భేదం లేకుండా విశేషమైన విజయాల కోసం కృషిచేయాలని, అత్యుత్తమ పనితీరును కనబరచాలని ఉపాసన హితవు పలికారు. వ్యక్తుల అభిరుచులు, ఆసక్తులను బట్టి ఆయా రంగాలను ఎంచుకుని, అందులో రాణించాలని వంశీ సూచించారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ ఫెస్ట్ లో విద్యార్థుల ప్రతిభ, నైపుణ్యాలను పరీక్షించే అనేక కార్యక్రమాలు జరిగాయి. ట్రెజర్ హంట్, డాన్స్ వర్క్ షాప్ , ఆటో ఎక్స్ పో , బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్ వంటి అనేక కార్యక్రమాలను ఉత్సాహంగా నిర్వహించారు. వీటికి అదనంగా, వర్క్ షాప్ లు , వివిధ పోటీలు, పాటలు, ర్యాంప్ వాక్, నృత్యాలు వంటి సాంకేతిక-సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులలో నిబిడీకృతంగా ఉన్న ప్రతిభను ప్రదర్శించడానికి తోడ్పడ్డాయి. కళాకారుల ప్రతిభా ప్రదర్శన విభాగంలో, నేపథ్య గాయకులు రామ్ మిరియాల, సాహితీ చాగంటి సినీ పాటలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఎన్ టీఈ డేటా ప్రాంతీయ అధినేత సంజీవ్ దేశ్ పాండే రెండో రోజు కార్యక్రమంలో పాల్గొని, పలు పోటీల విజేతలకు ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. ఇక చివరి రోజు ప్రాజెక్ట్ 91, నినా సుర్ధాతో కూడిన డీజే నెట్తో ఫెస్ట్ ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమం విద్యార్థులందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి సంగీత యాత్రను కొత్త కోణంలోకి తీసుకెళ్లింది. ఈ ఫెస్ట్ సందర్భంగా నిర్వహించిన పలు పోటీలు, ఇతరత్రా కార్యక్రమాలలో జంట నగరాలలోని పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు కూడా పాల్గొని, తమ ప్రతిభా, నెపుణ్యాలను ప్రదర్శించారు. గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు పర్యవేక్షణ, మార్గదర్శనంలో రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, అధ్యాపక సలహాదారు ప్రొఫెసర్ పి.త్రినాథరావు, స్టూడెంట్ లెఫ్ట్ అధికారి జియో సిరిల్ పొడిపర, పలువురు అధ్యాపకులు, కోర్ కమిటీ ఈ ఫెస్ట్ ను పర్యవేక్షించి, విజయవంతంగా పూర్తయ్యేలా కృషిచేశారు.



## చేవెళ్ల పార్లమెంట్ మహిళ రివ్యూ మీటింగ్‌కు శేరిలింగంపల్లి మహిళ దళం

శేరిలింగంపల్లి : ఫిబ్రవరి 10(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం చేవెళ్ల పార్లమెంట్ మహిళ రివ్యూ మీటింగ కదిలిన శేరిలింగంపల్లి మహిళ నాయకులు, కార్యకర్తలు ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మహిళలకు పెద్ద పీట వేస్తుందని,మంత్రివర్గంలో కూడా వారికి సముచిత స్థానం కల్పించిందని,మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన ఘాన విజయాని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఇదే స్ఫూర్తితో పని చేసి విజయడంక మోగించేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. శనివారం చేవెళ్ల పార్లమెంట్ మహిళ సమావేశానికి కదిలిన శేరిలింగంపల్లి మహిళ నాయకులను, కార్యకర్తలు రానున్న ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ జెండాను చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో ఎగిరిస్తామని జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు,నియోజకవర్గ నాయకులు,డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ప్రజల అవసరాలకు అనుగుణంగా అన్నిరంగాలను అభివృద్ధి పరిచే విధంగా బడ్జెట్

### పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి : ఫిబ్రవరి 10(వాయిస్ టుడే) మార్పును కోరుతూ స్వేచ్ఛ సాధించుకున్న ప్రజానీకానికి నమస్కరిస్తూ భారత రాజ్యాంగ పీఠికను గుర్తుచేసుకుంటూ సమానత్వమే మా ప్రభుత్వ లక్ష్యం అనే స్పూర్తితో అసెంబ్లీలో డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మాత్యులు భట్టి విక్రమార్క మల్లు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ రూ 275891 కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలకు, నిరుద్యోగులకు, రైతులకు ఇలా అన్ని వర్గాలకు ఉపయోగపడేలా ఉందని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తెలియజేశారు. గత ప్రభుత్వం కొన్ని విషయాల్లో అవలంభించాల్సిన తీరుగా కాక కేవలం ఆడంబరాలకు, హంగులకు, ఆర్భాటాలకు పోయి అనేక రకాలుగా బడ్జెట్ ని తప్పుదారి పట్టించిందని, కానీ మా ప్రభుత్వం ప్రజా పాలనా విషయంలో కేవలం ప్రజల శ్రేయస్సు కోసం, సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాల కోసం అన్ని వర్గాలకు సమన్యాయం చేసేవిధంగా బడ్జెట్ ను రూపొందించిందని, ఈ బడ్జెట్ తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమంలో కొత్త శకానికి నాంది పలికిందని, మాది ప్రజల ప్రభుత్వం అని ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం హామీలు నెరవేరుస్తున్నామని అన్నారు.

## ప్రభుత్వ ప్రకటించిన 200 ఉచిత విద్యుత్తును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### బస్తీ నాయకుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి



కూకట్ పల్లి, ఫిబ్రవరి 10(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం శనివారం పాపిరెడ్డి నగర్లోని రోడ్డు నెం.15 బ్లాక్ సీలో గల శ్రీ వీరాంజనేయ శివాలయంలో ఆవరణలోని కమిటీ హాల్లో సంబంధిత అధికారులు తగు పత్రాలను సేకరించి అనుసంధానం చేసే ప్రక్రియను పాపిరెడ్డి నగర్ బస్తీ అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి పర్యవేక్షించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని బస్తీ లోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచించారు. మరో రెండు రోజులు కూడా ఈ అవకాశాన్ని కల్పించాలని ఏఈ శరత్ బాబును శ్రీధర్ రెడ్డి కోరారు. కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకులు గడ్డం రాజేశ్వర్ రెడ్డి, దొడ్ల రామిరెడ్డి, బేతెల్లి ఎల్లారెడ్డి, పాండు గౌడ్, వీరాస్వామి, కృష్ణా రెడ్డి, కల్పన, నరహరి సంబంధిత స్టాఫ్ మణికంత, రాజు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు తన వైఖరి మార్చుకోవాలి

### నేతకాని సంఘం జాతీయ అధ్యక్షుడు గోమాస సచిన్ నేత



సికింద్రాబాద్, ఫిబ్రవరి 10(వాయిస్ టుడే ప్రతినిధి): నిన్న జరిగిన అసెంబ్లీ సమావేశంలో హరీష్ రావు కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్ లకు జీతాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదని అనడం హాస్యాస్పదం ఉందని ఆల్ ఇండియా నేతకాని మహర్ యూత్ జాతీయ అధ్యక్షుడు గోమాస సచిన్ అన్నారు. హైదరాబాదు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద తెలంగాణ నేతకాని సంఘం ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రాష్ట్రంలో కాంట్రాక్ట్ వ్యవస్థనే ఉండదని చెప్పిన బిఆర్ఎస్ నాయకులు కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయకుండా 10 సంవత్సరాలు అధికారంలో ఉండి కాంట్రాక్టు ఉద్యోగులను మోసం చేశారు. నేడు హరీష్ రావు జూనియర్ కళాశాల లెక్చరర్ల గురించి జీతాల గురించి మాట్లాడుతుంటే నవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలల కాలం ముందే హరీష్ రావు మాట్లాడడం సబబు కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ విద్యార్థులు అవునూరి సుధాకర్, పీటర్, సాయి కళ్యాణ్, రమేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉద్యోగాల్లో టైపిస్టు, స్టెనోగ్రాఫర్ పోస్టుల సంఖ్యను పెంచాలి

### తెలంగాణ రికగ్నైజ్డ్ టైప్ రైటింగ్ షార్ట్ హాండ్ , కంప్యూటర్ అసోసియేషన్

సైఫాబాద్ : ఫిబ్రవరి 10 ( వాయిస్ టుడే ) గత బిఆర్ఎస్ ప్రభుత్వం టైపిస్టు , స్టెనోగ్రాఫర్ పోస్టుల భర్తీ పై నిర్లక్ష్యం వహించిందని ...తెలంగాణ రికగ్నైజ్డ్ టైప్ రైటింగ్ షార్ట్ హాండ్ , కంప్యూటర్ అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్ అన్నారు. గ్రూప్ 3 , గ్రూప్ 4 లో ఈ పోస్టులు అనుకున్న సంఖ్యలో లేకపోవడం వల్ల విద్యార్థులు టైపిస్టు , స్టెనోగ్రాఫర్ శిక్షణ తీసుకోవడం లేదన్నారు. వారి సమస్యలపై సెక్రెటరేట్ లోని సీఎంఓ పేషీలో వినతి పత్రం అందజేసిన వారు మాట్లాడుతూ... గత నెలలో తమిళనాడు ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ లో 2094 టైపిస్టు , స్టెనో పోస్టులను విడుదల చేసిందన్నారు. ఏ రాష్ట్రంలో లేనంతగా వృత్తి నైపుణ్య శిక్షణ అయిన ఈ కోర్సులపై వివక్ష ఉందన్నారు. ఇందులో శిక్షణ పొంది ఉద్యోగాల కోసం ఎంతో మంది నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారన్నారు. గత ప్రభుత్వం టెక్నాలజీ పేరిట తన కోర్సులను నిర్లక్ష్యం చేసిందని... తాము టెక్నాలజీకు వ్యతిరేకం కాదని , తమకు కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ప్రజా ప్రభుత్వం అయిన కాంగ్రెస్ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ బాధను అర్థం చేసుకుంటారని ఆకాంక్షించారు. త్వరలో ప్రభుత్వం విడుదల చేయబోయే పోస్టుల భర్తీలో టైపిస్ట్ , స్టెనోగ్రాఫర్ పోస్టుల సంఖ్యను పెంచి , నిరుద్యోగులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రికగ్నైజ్డ్ టైప్ రైటింగ్ షార్ట్ హాండ్ , కంప్యూటర్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటేశం , ప్రతినిధులు ఫణి కుమార్ , వివేక్ , రాజేశ్వర్ , నాగశ్రీ , ఓం ప్రకాష్ , అశోక్ కుమార్ , చంద్రయ్య , శశిధర్ , వేమాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో బిసిలకు పెద్ద పీట

### బిసి అభ్యున్నతికి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం

### జాతీయ బిసి దళ్ అధ్యక్షుడు దుంద్ర కుమార స్వామి

బషీర్ బాగ్ : ఫిబ్రవరి 10 ( వాయిస్ టుడే ) బిసిలు అన్నీ రంగాలలో అభివృద్ధి చెందాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ బడ్జెట్ సమావేశాల సందర్భంగా బడ్జెట్ లో ప్రస్తావించిన కార్యాచరణను జాతీయ బిసి దళ్ అధ్యక్షుడు దుంద్ర కుమార స్వామి కొనియాడారు. హైదరాబాద్ అబిడ్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. బిసి సంక్షేమ నిధికి రూ.8,000 కోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కుల వృత్తుల కుటుంబాలకు కొత్త టెక్నాలజీలలో శిక్షణ ఇవ్వడం , వారి ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలను అందించడం ద్వారా బిసి కులాల సంప్రదాయ వృత్తుల స్థిరత్వం , అభివృద్ధిని చెందుతాయని అన్నారు.

గురుకుల పాఠశాలలకు నిధుల పెంపుదల , సావిత్రిబాయి పూలే అభివృద్ధి యోజన నుండి అదనపు నిధులు సమకూర్చడం వల్ల వెనుకబడిన బిసి విద్యార్థులకు మెరుగైన విద్య అవకాశాలు లభిస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చొరవలతో లక్షలాది బిసిల జీవితాలపై పరివర్తన తీసుకువస్తాయని దుంద్ర కుమార స్వామి విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వీటిని సమర్థవంతంగా అమలు చేసి బడుగు బాలహీన వర్గాల అభివృద్ధికి తొడపడాలని అని కోరారు.



## తెలంగాణ భవన్‌లో జరిగిన టిఆర్ఎస్ కార్పొరేటర్ల సమావేశంలో 113వ డివిజన్ పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్ కార్యాలయంలో జరిగిన టిఆర్ఎస్ కార్పొరేటర్ల సమావేశంలో 113వ డివిజన్ పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్స్ వాళ్ళు ఎన్ని కుట్రలు చేసినా భయపడాల్సిన అవసరం లేదని,ప్రజల సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన 6 గ్యారంటీలు ప్రజలకు దక్కే వరకు పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ ,మాజీ మంత్రి ఎమ్మెల్సీ మహమూద్ అలీ , మాజీ డిప్యూటీ స్పీకర్ %ఁ% ఎమ్మెల్యే పద్మారావు , మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యేలు మాగంటి గోపినాథ్, కాలేరు వెంకటేష్ , గాంధీ , వివేకానంద, బండారి లక్ష్మ రెడ్డి, బి.ఆర్.ఎస్ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## ఘనంగా మహాగతే ఫౌండేషన్ 8వ వార్షికోత్సవం




బాగ్ లింగంపల్లి : ఫిబ్రవరి 10 ) ( వాయిస్ టుడే ) మహాగతే ఫౌండేషన్ 8వ వార్షికోత్సవం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మహాభారత అన్ రావేల్డ్ 2 బుక్ ను మహాగతే ఫౌండేషన్ గురువు శ్రిత మహాగత ఆవిష్కరించారు. మహాభారతం లో ఉన్న పర్వాలు జనాలకు సులువుగా అర్థం కావడానికి విసీధికరించి రాసిన పుస్తకం అని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మికురాలు అమీఘనత్ర ముఖ్యఅతిథిగా హాజరై మహాభారతం లో ఉన్న పర్వలను వివరించారు. సనాతన ధర్మాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు మహాగతే ఫౌండేషన్ పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ కృషి చేస్తుందని హైదరాబాద్ రేంజ్ సెక్రటరీ సాయి కుమార్ అన్నారు. తమ సంస్థ ద్వార అనాథ పిల్లలను , వృద్ధులను చేరదీసి ఆశ్రమంలో చోటు కల్పిస్తున్నట్లు తెలిపారు. గత 8 ఏళ్ల నుంచి తమ సంస్థ ద్వారా సామాజిక సేవలు చేస్తున్నట్లు వివరించారు.

## ఆర్టీసీ బలోపేతం కోసం నూతన బస్సులు ప్రవేశపెట్టడం సంతోషకరం

### టిఎస్ ఆర్టిసి బి వి యు ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్

సికింద్రాబాద్ ఫిబ్రవరి 10 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం టిఎస్ ఆర్టిసిని బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టి నూతన బస్సులను ప్రారంభించడం సంతోషకరంగా ఉందని టిఎస్ ఆర్టిసి బహుజన వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్ అన్నారు. ఈ మేరకు శనివారం తన కార్యాలయం నుండి పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఆర్టీసీ కార్మికులకు 2013 నుంచి రావలసిన బాండ్ డబ్బులను ప్రభుత్వం రిలీజ్ చేయడం ఆనందంగా ఉందన్నారు. 2017 నుండి 2021 వరకు సంబంధించిన పే స్కేల్ కూడా అతి త్వరలో చేస్తారని కార్మికులు ఆశతో ఎదురుచూస్తున్నారని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలుగా ఆర్టీసీ పైన ఆర్టీసీ కార్మికుల పైన వివక్షత నిర్లక్ష్యం ప్రదర్శించి నట్టేట ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్టీసీ అన్ని విధాలుగా అభివృద్ధి చెంది ప్రగతి పథంలో నడవడం కాయమన్నారు.

## బడ్జెట్లో దివ్యాంగుల సంక్షేమానికి నిధులు కేటాయించకపోవడం అన్యాయం: వల్లభనేని ప్రసాద్..

సికింద్రాబాద్ ఫిబ్రవరి 10 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్లో వికలాంగుల సంక్షేమానికి నిధులు కేటాయించకపోవడం ఆందోళనకరమైన విషయమని డెవలప్మెంట్ సొసైటీ ఫర్ డెఫ్ నేషనల్ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్లో దివ్యాంగులకు నిధులు కేటాయించకుండా రాష్ట్ర ప్రభుత్వం వివక్షతకు గురిచేసిందని మండిపడ్డారు. శనివారం తన కార్యాలయం నుండి ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో దివ్యాంగులకు ఐదు శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెబుతున్న చేయుత ఫైనాన్స్ కు బడ్జెట్లో నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. ఆసరా పెన్షన్ పంపిణీ చేశామని చెప్పి బడ్జెట్లో నిధులు ఎందుకు కేటాయించలేదన్నారు. రాష్ట్రంలో 30 లక్షల పైగా మంది ఉన్న దివ్యాంగుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పాలనకు 20 లక్షల పైగా దరఖాస్తులు చేయుత పెన్షన్ కోసం వచ్చాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పుడు దాని తగ్గట్టు నిధులు కేటాయించకుండా కొత్త ఫైనాన్స్ ఎలా మంజూరు చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పునర్ ఆలోచించి దివ్యాంగులకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, 11 ఫిబ్రవరి, 2024

# డబ్బు కోసం రాజకీయాలు చేయడం ప్రమాదం

**ప్రజలకు నాణ్యమైన, వైద్య సౌకర్యాలు, భద్రత అత్యవసరం వాటిని ప్రజలకు అందించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**




సికింద్రాబాద్, ఫిబ్రవరి 10(వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో కళాశాల పూర్వ విద్యార్థి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ యూనివర్సిటీలు, సంస్థలను నిర్లక్ష్యం చేయకూదని అన్నారు. వర్సిటీలలో ఉద్యోగ భర్తీ 2018లో జరిగిందని, ఇప్పటి వరకు అధ్యాపక నియామకాలు జరగకపోవడంతో నాణ్యత దెబ్బతినే ప్రమాదముందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్సిటీలో మౌళిక సదుపాయాలు సరిగా లేవని అన్నారు. వర్సిటీ భూములు, ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని వాపోయారు. యూనివర్సిటీలను పునర్నిర్మించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీలకు ప్రభుత్వ నిధులు, నియామకాలతో పాటు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద నిధులు తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సీఎస్ఆర్ నిధుల కోసం కార్పొరేట్ సంస్థలకు లేఖలు పంపాలని, దానికోసం సమగ్ర డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఉస్మానియా యూనివర్సిటీని రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సాధారణ ప్రజలకు నాణ్యమైన, సరైన వైద్య సౌకర్యాలు, భద్రత అత్యవసరమని చెప్పారు. వాటిని ప్రజలకు అందించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సమాజానికి తిరిగి ఇవ్వడం అలవర్చుకోవాలని సూచించారు. అందరూ బాగుండాలి అందులో నేనుండాలి అనే భావనతో ముందుకు సాగాలని కోరారు. తాను ఈ స్థాయిలో ఉండేందుకు కారణమైంది ఓయూ ఇంజినీరింగ్ కళాశాలే అని అన్నారు. డబ్బు కోసం రాజకీయాలు చేయడం ప్రమాదమని చెప్పారు. 32 ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రతీ ఓటమి నుంచి తాను నేర్చుకున్నానని వివరించారు. దీనిని తాను తన తండ్రి, స్నేహితులు, ఓయూ నుంచే నేర్చుకున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ దేవరకొండ విజయ్కుమార్, కార్యదర్శి డాక్టర్ వెంకటరామయ్య, తెలంగాణ ఆల్ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్, ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్, ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్, ఉస్మానియా గాడ్యుయేట్స్ అసోసియేషన్ ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



## మాగంటి గోపీనాథ్‌పై తీవ్ర విమర్శలు చేసిన బాబా పసియోద్దీన్

హైదరాబాద్ ఫిబ్రవరి 10 (వాయిస్ టుడే ) :మాగంటి గోపీనాథ్ చాలా అక్రమాలకు పాల్పడుతున్నాడు అని అధిష్టానం దృష్టికి తీసుకెళ్ళాను అంతేకాకుండా తనకు ప్రాణహాని ఉంది అంటూ కూడా అధిష్టానం దృష్టికి తీసుకెళ్తే అధిష్టానం స్పందించకపోవడంతో బి ఆర్ఎస్ పార్టీపై విరక్తి చెంది పార్టీ మారడం జరిగిందని మాజీ డిప్యూటీ జిహెచ్ఎంసి మేయర్ బాబా పసియుద్దీన్ తెలిపారు. ప్రతిపక్షంలో వచ్చాక కూడా దొరల రాజ్యం, గడిల రాజ్యం లాగా ప్రవర్తించి కార్యకర్తలను పట్టించుకోవడం లేదంటూ ఎద్దేవ చేశారు. ఉద్యమకారులకు మోసం చేసినటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడమే లక్ష్యంగా ప్రజా పాలన, ప్రజల కొరకు ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ వైపు వచ్చానని తెలిపారు. నేను రాజీనామా చేసిన 48 గంటల్లోనే కార్పొరేటర్లతోని అత్యవసర సమావేశం నిర్వహించారు మాజీ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని తెలిపారు. మరి కొన్ని రోజుల్లో కొందరు కార్పొరేటర్లు త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారని మీడియా ద్వారా తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క హామీను నెరవేరుతుందని త్వరలో 6 స్కీన్ లో కూడా ప్రజల్లో అందుబాటులో వస్తాయని తెలిపారు తెలంగాణ ఒక దొరల పాలన అని వాళ్ల వాళ్ల స్వార్థానికి వాడుకుంటారని తెలిపారు. .



## గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కార్పొరేటర్‌లతో సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి కేటిఆర్

శేరిలింగంపల్లి : ఫిబ్రవరి 10(వాయిస్ టుడే) తెలంగాణ భవన్ లో శనివారం జీహెచ్ఎంసీ పరిధిలోని పార్టీ కార్పొరేటర్లతో మాజీ మంత్రి ,బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్, కేపీ వివేకానంద, మాగంటి గోపీనాథ్, బండారు లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేష్,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు హమీద్ పటేల్, దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు , ఉప్పలపాటి శ్రీకాంత్ , మాధవరం రోజాదేవి రంగరావు , మంజుల రఘునాథ్ రెడ్డి , సింధు ఆదర్శ్ రెడ్డి లతో కలిసి తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ జాతీయ సదస్సులో పాల్గొన్న జిల్లా బీసీ నాయకులు




కరీంనగర్ ఫిబ్రవరి 10(వాయిస్ టుడే)ఢిల్లీలో జరిగిన ఓబీసీ జాతీయ సదస్సులో కరీంనగర్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు ,జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ లు పాల్గొన్నారు.శుక్రవారం ఢిల్లీ లోని కన్సిట్యూషనల్ క్లబ్ లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఓబీసీ జాతీయ సదస్సులో పాల్గొన్న రాచమల్ల రాజు మాట్లాడుతూ జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్వర్యంలో జరిగిన తొలిదశ బీసీ ఉద్యమంలో విద్యార్థులకు ఫీజ్ రెంబర్స్మెంట్ , కళాశాల హాస్టళ్లు మరియు బీసీ గురుకులాలు లాంటి సంక్షేమ పథకాలు సాధించడం జరిగిందని మలిదశ ఉద్యమంలో బీసీ కుల జనజనన చేపట్టి చట్ట సభల్లో జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ఉద్యమం నడుస్తుందని తెలిపారు.ప్రస్తుతం చట్ట సభల్లో బీసీ ప్రతినిదులు ఉన్నా కూడా పార్టీల ఆదేశాలమేరకు మాట్లాడుతానని బీసీల సమస్యల పై పెద్దగా మాట్లాడారని తెలిపారు.ఉదాహరణకు బీసీని అని చెప్పుకునే ప్రధాన మంత్రి వలన బీసీలకు ఇప్పటివరకు ఏమి పలితం వచ్చిందని ఎద్దేవా చేసారు.అందుకే బీసీలకు ఒక రాజకీయ పార్టీ ఉంటే ఆ పార్టీ ద్వారా ఎన్నికయిన ప్రతినిధులు బీసీల సమ్యల పై మాట్లాడుతారని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఉద్యమాలతో పాటు రాజకీయ ప్రక్రియ ద్వారానే సాధ్యమైందని అందుకే బీసీలు రాజ్యాధికారం చేపట్టలంటే ఉద్యమంతో పాటు రాజకీయ పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని తెలిపారు

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు, బడ్జెట్ కేటాయింపులకు పొంతనలేదు

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



కరీంనగర్ ఫిబ్రవరి 10(వాయిస్ టుడే)కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులకు, ఆ పార్టీ ఎన్నికల కోసం చేసిన వాగ్దానాల హామీల అమలుకు అయ్యే ఖర్చులకు పొంతనలేదని బడ్జెట్ సాక్షిగా హామీల అమలుపై కాంగ్రెస్ చేతులెత్తేసినట్టు స్పష్టంగా అర్థమవుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడికృష్ణారెడ్డి అన్నారు. శనివారం రోజున కాంగ్రెస్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలు కోసం లక్షల కోట్లు ఖర్చు అవుతుందని , అలాంటప్పుడు నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులు ఏ మూలకు సరిపోతాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసంచేసిందన్నారు. బడ్జెట్ లో హామీల అమలు కోసం కేటాయించిన నిధులు రూ.53 వేల కోట్లు మాత్రమే కేటాయించడం దారుణం అన్నారు .బడ్జెట్ సాక్షి గ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా వంచించిందన్నారు నిధుల కేటాయింపులలో నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టుకనబడుతుందన్నారు కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు, బడ్జెట్ కేటాయింపులకు పొంతనేలేదని ఆయన ఘాటుగా విమర్శించారు




## అనాధ విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్ళ పంపిణీ

కరీంనగర్ ఫిబ్రవరి 10(వాయిస్ టుడే)కరీంనగర్ పట్టణం తీగలగుటపల్లిలోని జడ్పీహెచ్ స్కూల్లో శనివారం అనాధ విద్యార్థినీలకు 11 సైకిలను ఉమెన్స్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ అందించింది. సంస్థ చైర్మన్ జమున ఆధ్వర్యంలో పాఠశాలలో చదువుతున్న నిరుపేద , అనాధ విద్యార్థినిలకు కు దాదాపు లక్ష రూపాయల విలువ చేసే 11 సైకిలను పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఫుడ్ పాయిజన్.. ఇద్దరు వలస కార్మికుల మృతి, 17మందికి అస్వస్థత...!



పెద్దపల్లి జిల్లా: జనవరి. 10 (వాయిస్ టుడే) గోదావరిఖని: కలుషిత ఆహారం తిని ఒరిస్సా కు చెందిన ఇద్దరు వలస కార్మికులు మృతిచెందిన సంఘటన పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలంలోని గౌరేడ్డి పేటలోని ఎమ్ ఎస్ ఆర్ ఇటుక బట్టీలో చోటుచేసుకుంది. ఇటుక బట్టిలో పనిచేస్తున్న కార్మికులు కలుషిత ఆహారం తిని 19మంది కార్మికులు అస్వస్థతకు గురికావడంతో ఆస్పత్రికి తరలించారు. పలువురు కార్మికుల పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో కరీంనగర్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఇద్దరు కార్మికులు చంద్రశేఖర భారీహ, లలితా మాజీలు మృతి చెందారు - కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో 13మంది చికిత్స పొందుతుండగా, వారిలో నలుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు పేర్కొన్నారు. అస్వస్థతకు గురైన మరో నలుగురు కార్మికులు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బట్టి యజమాని నిర్లక్ష్యం వల్లే కార్మికులు మృతి చెందడంతో పాటు అస్వస్థతకు గురయ్యారని కార్మికులు ఆరోపిస్తున్నారు. బట్టి యజమానిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సమాచారం అందుకున్న బసంత్ నగర్ ఎస్సై ఆసుపత్రికి చేరుకొని వివరాలు సేకరించారు.

## కొత్తపల్లి ఎస్సైగా సాంబమూర్తి



కరీంనగర్ ఫిబ్రవరి 10(వాయిస్ టుడే)కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండల SIగా ఎస్ సాంబమూర్తిగా పదవి భాద్యతలు స్వీకరించారు. శనివారం ఆయన భాద్యతలు చేపట్టిన అనంతరం మాట్లాడుతూ నిజాయితీగ ప్రజలకు సేవ చేస్తానన్నారు పైరవీలకు తావులేకుండా భాదితులకు .న్యాయం అందిస్తాననితెలిపారు.

## రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు ఈవీఎంలను సిద్ధం చేయాలి : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, ఫిబ్రవరి 10 (వాయిస్ టుడే): రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు ఈవీఎంలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల కోరకు ఈవీఎం గోడౌన్ లో నిర్వహిస్తున్న ఈవియం వివి ప్యాడ్ ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్ ఎల్ సి) ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేల సత్పతి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు ఈవీఎంలను సిద్ధం చేయాలని అన్నారు. ఈవిఎం ల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోడౌన్ ను క్షుణ్ణంగా తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం గోడౌన్ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, డి.అర్.ఓ కిరణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మదుపు మోహన్, బీఆర్ఎస్ పార్టీ సత్తినేని శ్రీనివాస్, బీజేపీ పార్టీ ప్రతినిధి సత్యనారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి కళ్యా డపు ఆగయ్య, బిఎస్పీ ప్రతినిధి గాలి అనిల్ కుమార్, ఎం. ఐ.ఎం బర్కత్ అలి తదితరులు పాల్గోన్నారు.

## ఆదునీకరణ దిశగా గ్రామీణ సహకార వ్యవస్థ

**గ్రామీణ సహకార వ్యవస్థకు ఆర్థికంగాఊ తమిస్తున్న కేంద్ర బడ్జెట్**

**స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ఎల్ఎన్ శ్రీనివాస్**

సైదాపూర్ (వాయిస్ టుడే) :ఆధునీకరణ దిశగా గ్రామీణ సహకార వ్యవస్థ మందుకు వెళుందని, గ్రామీణ సహాకార వ్యవస్థకు ఆర్థికంగా2024 కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ మరిం తఊతమిస్తుందని స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ఎల్ఎన్ శ్రీనివాస్ తెలిపారు. శనివారం కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలో విలేఖరుల సమావేశంలో డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సహకారం ద్వారా ఆర్సిక శ్రేయస్సు అనే నినాదానికి అనుగుణంగా మధ్యంతర కేంద్రప్రభుత్వ బడ్జెట్ రైతులకు సాధికారిత కల్పించే విధంగా అనేక కార్యక్రమాలకు శ్రీకారం పలకడం జరిగిందని చెప్పారు. దేశ ప్రదాని నరేంద్ర మోడినాయకత్వంలో కేంద్ర సహకార మంత్రిత్వశాఖ చేపట్టిన 54కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్లే విదంగా బడ్జెట్ కల్పించిందని చెప్పారు. గ్రామీణ సహకారరుణ పరపతి వ్యవస్థకి గేమ్ మేం జల్గా కేంద్ర క్యాబినేట్ 2024 బడ్జెట్ మరింత ఉతమిస్తుందని చెప్పారు. వ్యవస్థగత అసమానతలు, ప్రాసెసింగ్ మౌలిక సదుపాయాల బలోపేతం, మహిళ సాధికారితా.ఆక్వా పార్క్ ఏర్పాటు, సహకార గృహ నిర్మాణ రంగలో రుణాలు మంజూరి, సుక్ష్మ ఆహార ప్రాసెసింగ్, తది తర వాటితో 2024 బడ్జెట్లో గోప్ప మార్పుకు నాంది కానుందని డాక్టర్ శ్రీనివాస్ చెప్పారు.



## రహదారి నిర్మాణం కోసం దత్తాత్రేయ స్వామి గుట్ట పరిసరాలను పరిశీలించిన అధికారులు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఫిబ్రవరి 10: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం వరదవెల్లి లో స్వయంబుగా వెలిసిన దత్తాత్రేయ స్వామి ఆలయానికి వెళ్లేందుకు రోడ్డు నిర్మాణం కోసం ఆలయ పరిసరాలను కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్ తో కలిసి ఇరిగేషన్ డి ఈ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు దత్తాత్రేయ ఆలయ పరిసరాలను రోడ్డు నిర్మాణం కోసం పరిశీలించామని అన్నారు. రోడ్డు నిర్మాణం ఎలా చేపట్టాలి అనే అంశం పైన ఇరిగేషన్ సి డి సీఈవో వచ్చి పరిశీలిస్తారని ఆ తర్వాత ఎస్టిమేషన్ తో పాటు మ్యాపు రూపొందించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని అన్నారు. వారి వెంట నాయకులు ఆరెపల్లి రాజు ,గోట్ల వెంకటేశం ,ఆడపు రాజు,యటకల్ల శ్రీనివాస్,నాగుల శ్రీనివాస్,పీచర మాధవరావు,వెముల అశోక్

## జగిత్యాల జిల్లా టెక్నీషియన్ ఉపాధ్యక్షులుగా సంతోష్



రాయికల్(వాయిస్ టుడే) రాయికల్ ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్న మొసరపు సంతోష్ జగిత్యాల జిల్లా ల్యాబ్ టెక్నీషియన్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులుగా జిల్లా కార్యవర్గ సభ్యులుగా మండలానికి చెందిన శ్రీధర్ రాజమణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## రెండు ఏటీఎంలో, 27 లక్షల 75 వేలు చోరీ



పెద్దపల్లి జిల్లా: జనవరి. 10 (వాయిస్ టుడే) గోదావరిఖని: ప్రాంతంలో... ఎన్టీపిసి పోలీస్ స్టేషన్ పరిధిలో...గౌతమి నగర్ లో పథకం ప్రకారం, చాకచక్యంగా...ఎస్బిఐ ఎటియంను గుర్తు తెలియని దొంగలు ప్రత్యేకంగా తయారు చేయించినట్లుగా చెప్పబడుతున్న కట్టర్ తో తెరిచారు...అందులో ఉన్న 27 లక్షా 75 వేల 4 వందల రూపాయలను ఎత్తుకెళ్ళినట్లుగా పోలీసు అధికారులు కొద్ది సేపటి క్రితం ప్రకటించారు. గోదావరిఖని పట్టణ శివారు గంగానగర్ ఏటీఎంను పగలగొట్టేందుకు ప్రయత్నం చేశారు. గౌతమీ నగర్ లో ఉన్న ఏటీఎంలో సుమారు లక్షల వరకు డబ్బులు ఉన్నట్లు సంబంధిత అధికారులు అంచనా వేస్తున్నారు. గౌతమి నగర్ లో ఉన్న ఏటీఎంలో ఉన్న సీసీ కెమెరాకు స్ప్రే చల్లి గ్యాస్ కట్టర్ తో మిషన్ ను కట్ చేసి చాకచక్యంగా చోరికి పాల్పడినట్లు తెలుస్తోంది. పోలీసులు అక్కడకు చేరుకొని సీసీ కెమెరాలలో రికార్డు అయిన దృశ్యాలను బట్టి దర్యాప్తు చేస్తున్నారు.

# నాణ్యమైన ఓటరు జాబితాయే లక్ష్యం

**- డూప్లికేట్, పుట్టిన తేదీ తప్పులు సవరించాలి**

**- మీ సేవ అప్లికేషన్స్ పెండింగ్ లో ఉండవద్దు**

**- కలెక్టర్ అనురాగ్ జయంతి**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఫిబ్రవరి 10 వాయిస్ టుడే ప్రతినిధి: నాణ్యమైన ఓటరు జాబితాయే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. ఓటరు జాబితాలో సవరణలు, మీ సేవ అప్లికేషన్లు పెండింగ్, కోర్టు కేసులు, ప్రభుత్వ భూముల వివరాల పై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని వీడియో కాన్ఫరెన్స్(వీసీ) హాల్ నుంచి జిల్లాలోని ఆర్డీఓలు, తహసీల్దార్లతో మాట్లాడారు. ఓటరు జాబితాలో డూప్లికేట్ ఓట్, పుట్టిన తేదీ తప్పుగా పడిన వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఫామ్ -7 తీసుకొని సవరణలు చేయాలని, వాటిని ఆన్లైన్లో ఈ నెల 15 వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితాలో నాణ్యమైన సమాచారం ఉండడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం కులం, ఆదాయం, ఇతర సర్టిఫికేట్ ల జారీలో జాప్యం చేయవద్దని సూచించారు. ఎప్పటికప్పుడు వాటిని జారీ చేయాలని పేర్కొన్నారు. ఆర్ డి ఓ కార్యాలయాల్లో పుట్టిన తేదీ, మరణ ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో సరైన వివరాలు ఉన్న వాటిని త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తుల పై నివేదిక ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. కోర్టు కేసుల విషయమై చర్చించారు. దీనిపై ముస్తాబాద్ తహసీల్దార్ సమాచారం ఇవ్వకపోవడంతో మందలించారు. పూర్తి వివరాలతో తనను కలవాలని పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వ భూముల వివరాల సేకరణ పై మాట్లాడారు. వీర్నపల్లి మండలంలో ప్రభుత్వ వివరాలను తహసీల్దార్ ఇవ్వడంతో ఆయనను అభినందించారు. మిగితా తహసీల్దార్లు అందరూ ఆయా శాఖల పరిధిలోని భూముల పై సమగ్ర నివేదిక ఇవ్వాలని సూచించారు. వీసీలో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, ఎస్ డీ సీ గంగయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంరెడ్డి, పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భార్యాభర్తలు దేహ దానానికి అంగీకారం



పెద్దపల్లి జిల్లా: జనవరి. 10 (వాయిస్ టుడే) గోదావరిఖని: .. మెడికల్ కాలేజీకి ఇస్తామని ప్రతిజ్ఞ. సదాశయ ఫౌండేషన్ కు అంగీకార పత్రాలు అందజేత దంపతులకు అభినందన పత్రం, డోనర్ కార్డులు అందజేత... మరణానంతరం మెడికల్ కాలేజీకి తమ దేహాలను అప్పగిస్తామని కామని రామస్వామి-సరోజ దంపతులు అంగీకారాన్ని ప్రకటించారు. అందరికీ స్ఫూర్తిగా నిలిచిన ఈ దంపతులను పలువురు అభినందించారు. రామగుండం హౌజింగ్ బోర్డ్ లోని శ్రీసీతారామాంజనేయ పిరమిడ్ ధ్యానమందిరంలో శనివారం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేత్ర, అవయవ, శరీర దానం ఆవశ్యకతపై ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సీహెచ్. లింగమూర్తి, ప్రతినిధులు కే.ఎస్.వాసు, రాములు అవగాహన కల్పించారు. దింతో స్పందించిన

స్థానిక ఫెర్టిలైజర్ సిటీకి చెందిన పిరమిడ్ ధ్యాన శిక్షకురాలు కామని సరోజ-రామస్వామి దంపతులు తమ మరణానంతరం మెడికల్ కాలేజీకి దేహ దానం చేస్తామని ఇద్దరూ అంగీకారం తెలిపారు. అప్పటికప్పుడు అంగీకార పత్రాలపై సంతకాలు చేసి, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులకు అందజేశారు. మెడికల్ విద్యార్థుల వైద్య విద్యకు, పరిశోధనలకు దోహదపడేందుకు, దేహదానం చేయడానికి దంపతులు ముందుకు రావడం స్ఫూర్తి దాయకమని ఫౌండేషన్ ప్రతినిధులు కొనియాడారు. అనంతరం దంపతులకు సదాశయ ఫౌండేషన్ ద్వారా అభినందన పత్రంతోపాటు డోనర్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బోళ్ల చంద్రశేఖర్, నర్సింహాచారి, పిరమిడ్ ధ్యాన మందిర్ నిర్వాహకులు కన్నాల రాంచందర్, భూలక్ష్మి, సీనియర్ ధ్యాన మాస్టర్ తోట్ల దత్తు పాల్గొన్నారు.



## కిషన్ దాస్‌పేటకు హెల్త్ సబ్ సెంటర్‌కు నిధులు మంజూరు

**16 లక్షల రూపాయలతో సబ్ సెంటర్ నిర్మాణం**

**స్థల పరిశీలన చేసిన గ్రామస్థులు**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఫిబ్రవరి 10 వాయిస్ టుడే ప్రతినిధి : రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కిషన్ దాస్ పేట కు 16 లక్షల రూపాయల నిధులు మంజూరు కాగా అట్టి నిర్మాణం కిష్టంపల్లి లో నిర్మాణం చేయడానికి కిష్టంపల్లి లో గ్రామస్థులతో కలిసి ఎల్లారెడ్డిపేట మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ నాయకులు ఒగ్గు బాలరాజు యాదవ్ తో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణం తో కిషన్ దాస్ పేట, కిష్టంపల్లి వాసులకు వైద్యం అందుబాటులోకి రానుందని కిషన్ దాస్ పేట, కిష్టంపల్లి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నిధుల కేటాయింపు కోసం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు నర్సయ్య కు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మ రెడ్డి కి,తాజా మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి కి తాజా మాజీ ఉపసర్పంచ్ ఒగ్గు రజిత యాదవ్ కు గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి పేట మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ నాయకులు ఒగ్గు బాలరాజు యాదవ్,కాంగ్రెస్ నాయకులు వంగ గిరిధర్ రెడ్డి,తాజా మాజీ వార్డు సభ్యులు ద్యాగం లక్ష్మీ నారాయణ, కిష్టంపల్లి వాసులు పేంజర్ల సత్తయ్య యాదవ్,గుడి విఠల్ రెడ్డి,పయ్యావుల రాజు యాదవ్,పయ్యావుల దేవయ్య యాదవ్,గుడి సత్యం రెడ్డి,జీడి రాజు యాదవ్,మొగుళ్ళ బాలయ్య కాంట్రాక్టర్ రాదారపు శంకర్ లు పాల్గొన్నారు.

## నిరుపేదకు ఆర్థిక సహాయం....

**దాతల సహకారంతో రూ.10వేల చెక్ అందించిన**

**మై వేములవాడ చారిట్రబుల్ ట్రస్ట్**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఫిబ్రవరి 10 వాయిస్ టుడే ప్రతినిధి: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పరిధిలోని కొనాయిపల్లికి చెందిన వేదిరే గణేష్ గౌడ్ అనే యువకుడు హై ఫీవర్ తో బాధపడుతూ హైదరాబాద్ లోని ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన గణేష్ వైద్య ఖర్చుల కోసం ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో విషయం తెలుసుకున్న మై వేములవాడ చారిట్రబుల్ సభ్యులు శనివారం రోజున వారి ఇంటికివెళ్ళి రూ 10వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ట్రస్టు సభ్యులు గణేష్ త్వరగా కోలుకుంటారని వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, గొంగళ్ళ రవికుమార్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, తాళ్ళపల్లి ప్రశాంత్, పొలాస రాజేందర్, ప్రతాప నటరాజు, తోట రాజు,గొట్టె మనోహర్, చల్లా సత్తయ్య, ఎరువ భూమరాజు, వీరగొని ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇదే స్ఫూర్తితో మెరుగైన సేవలు అందించాలి

**- వైద్య బృందానికి జిల్లా కలెక్టర్ అభినందన**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఫిబ్రవరి 10 వాయిస్ టుడే ప్రతినిధి: రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్క్వాస్) సర్టిఫికెట్ పొందగా, ఇదే స్ఫూర్తితో రోగులకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి పిలుపునిచ్చారు. రోగులకు అత్యుత్తమ, మెరుగైన వైద్యం అందించడం, ఆరోగ్య కేంద్రంలోని విభాగాల మెరుగైన నిర్వహణకు గానూ గంభీరావుపేట మండలం లింగన్నపేట పీ హెచ్ సీ కేంద్ర ప్రభుత్వం నుంచి ఎన్క్వాస్ సర్టిఫికెట్ పొందగా, శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వైద్యులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైద్య బృందానికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన, అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతమి, ఇంఛార్జి జిల్లా వైద్యాధికారి డా.రజిత, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా.శ్రీరాములు, ప్రోగ్రామ్ అధికారులు డా.నయీమా, ఉమ, క్వాలిటీ మేనేజర్ సాగర్, లింగన్నపేట మెడికల్ ఆఫీసర్ డా. వేణు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మిల్స్ కాలనీ సీఐకీ కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు

వరంగల్ 10 పిబ్రవరి (వాయిస్ టుడే ప్రతినిధి) గ్రేటర్ వరంగల్ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ఎస్. ఎచ్.ఓ గా భాద్యతలు స్వీకరించిన పి మల్లయ్య ను సీనియర్ కాంగ్రెస్ నాయకులు వరంగల్ తూర్పు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బెడద వీరన్న శనివారం నాడు మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో అభినందనలు తెలిపారు. శనివారం నాడు మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో సీఐ మల్లయ్య ను కలిసి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం 37 డివిజన్ కాంగ్రెస్ నాయకులు సంగర బోయిన చందర్, కలకుట్ల కుమార్, ప్రభాకర్, నరేష్, శ్రీనివాస్, రఘు, విష్ణు, కుమారస్వామి షబ్బీర్ పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థి పీవీకి భారతరత్న



హనుమకొండ ఫిబ్రవరి 10 (వాయిస్ టు డే ప్రతినిధి) సంస్కరణల పితామహుడు, మాజీ ప్రధాని పాములపర్తి నరసింహారావు( పీవీ)కి భారతరత్న రావడం వరంగల్ జిల్లాకు ఎంతో గర్వకారణమని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించినందుకుగాను శనివారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పీవీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పీవీ నరసింహారావు ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థి అని చెప్పడానికి ఎంతో గర్వంగా ఉందని, రాజకీయాలలో నిడారంబత, నిబద్ధత గల వ్యక్తి పివికి భారతరత్న రావడం ఆనందించదగ్గ విషయమని అన్నారు. భారతదేశం ఆర్థికంగా ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్న సమయంలో దేశంలో ఆర్థిక సరళీకరణ విధానాలను ప్రవేశపెట్టి నేడు అత్యంత స్థాయి తీసుకు రాగలిగిన వ్యక్తుల్లో పివి మొదటి వ్యక్తి అని అన్నారు. కళాశాల పూర్వ విద్యార్థిగా గౌరవించుకోవడం కళాశాలలోని ప్రతి వ్యక్తి గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, సహాయక రిజిస్టర్ సరళ దేవి, సిబ్బంది పాల్గొన్నారు.

## సమాచార నమోదు తీరును పరిశీలించిన ఇంచార్జీ కమీషనర్

**గ్యాస్ వివరాలు నమోదు చేస్తున్న ఆర్ పిలు, అంగన్వాడీలు..**



వరంగల్ 10 ఫిబ్రవరి వాయిస్ టుడే ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీలను అమలు చేసే ప్రక్రియ లో భాగం గా గృహ జ్యోతి పథకంలో రూ 500 కు గ్యాస్ సిలెండర్ కు సంబంధించిన సమాచారాన్ని కొంతమంది నగర వాసులు అసంపూర్ణం గా,తప్పుగా అందజేసిన నేపద్యం లో ఆర్ పి లు, అంగన్వాడీ లు ప్రజల నుండి వివరాలు సేకరిస్తూ ప్రత్యేక ఆప్ లో నమోదు చేస్తున్న తీరును బల్దియా ఇంచార్జీ కమీషనర్ రాధికా గుప్తా బల్దియా పరిధి శనివారం 33 డివిజన్

శాంతినగర్ లోని మహాత్మా గాంధీ కమ్యూనిటీ హాల్ లో, ఉర్సు కరిమాబాద్ లోని సి ఎస్ ఆర్ భవన్, ఖిలా వరంగల్ ముదిరాజ్ భవన్ లో నమోదు కార్యక్రమన్ని పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్,డిప్యూటీ కమిషనర్ కృష్ణ రెడ్డి టి పి ఆర్ ఓ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో నంబర్ 46ను రద్దు చేయాలి

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

హనుమకొండ ఫిబ్రవరి 10 (వాయిస్ టుడే ప్రతినిధి) శనివారం అసెంబ్లీ ప్రాంగణంలోని సీఎం కార్యాలయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులతో కలిసి జీవో నెంబర్ 46ను రద్దు చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వినతి పత్రం అందజేశారు.



# ప్రతీ బూత్ పటిష్టమే బిజెపి లక్ష్యం..

**పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయాలి.**

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్**



వరంగల్ 10 పిబ్రవరి (వాయిస్ టుడే ప్రతినిధి) పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. శనివారం ధర్మారంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో బూత్ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ సమ్మేళనం పోస్టర్ ను బిజెపి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ పార్టీ పటిష్టతకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై మాట్లాడారు. ప్రతీ ఇంటికి కేంద్ర ప్రభుత్వ ఫలాలు అందేలా నవభారత నిర్మాణం కోసం పని చేస్తున్న ప్రధాని మోడీ రుణం తీర్చేలా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలన్నారు. పేదల గుడిసె లలో నాటి రామరాజ్యం వచ్చేలా దేశ భవిష్యత్ కు బంగారు బాట వేసేందుకు ప్రతీ ఒక్కరు బీజేపీలో చేరాలని గంట రవికుమార్ పిలుపునిచ్చారు.

మోడీ సర్కార్ ప్రవేశపెట్టిన అనేక పథకాలను బూత్ స్థాయిలో ప్రతీ గడపకూ చేరేలా ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని అయన కోరారు. ఫిబ్రవరి 11 నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు జరిగే ఈ సమ్మేళన కార్యక్రమంలో బూత్ స్థాయిలో పార్టీని పటిష్టం చేసేందుకు ప్రతీ బూత్ నుంచి ఐదుగురిని ( 5 ) పార్టీలో చేర్పించాలన్నారు. పార్టీ బాధ్యతలు కేటాయించిన వారు సక్రమంగా నిర్వర్తించాలని ఈ సందర్భంగా సూచించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ గడ్డ పై బీజేపీ జెండా ఎగురవేయాలని, ఇందుకోసం ప్రతీ బీజేపీ నాయకుడు, కార్యకర్త శక్తివంచన లేకుండా పని చేయాలన్నారు. మోడీ ఓరుగల్లు జిల్లాకు ఎన్నో పథకాలు కేటాయించారని పేర్కొన్నారు. ఆయనకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రెండు పార్లమెంట్ సీట్లను కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, రత్నం సతీష్ షా, ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, రేసు శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్లు వడ్డేపల్లి నరసింహులు, ముత్తిరెడ్డి కేశవరెడ్డి, ఎమ్మెల్యే కాంటెస్టెడ్ అభ్యర్థులు డాక్టర్ కాళీ ప్రసాద్ రావు, కంభంపాటి పుల్లారావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బన్న ప్రభాకర్, నర్సంపేట టౌన్ అధ్యక్షులు బాల్నే జగన్, బీజేపీ నాయకులు రాణా ప్రతాప్ రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు కందిమల్ల మహేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు బండారి కళ్యాణి, యువ మోర్చా అధ్యక్షులు భరత్ వీర్, మరియు పలు డివిజన్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు

వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, 11 ఫిబ్రవరి, 2024



## ముగ్గులతో ముస్తాబైన యాగశాల

వరంగల్ 10 పిబ్రవరి (వాయిస్ టుడే ప్రతినిధి) గ్రేటర్ వరంగల్ నగరంలోని రంగసాయిపేట లో ఈనెల 11 నుంచి 14 వరకు నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవాల్లో భాగంగా శనివారం వివిధ పూజా కార్యక్రమాల కోసం ఏర్పాటు చేసిన యాగశాలలో మహిళలు హోమ కుండలీల వద్ద సుందరంగా ముగ్గులు వేసి శోభాయమానం చేశారు. వేద పండితులు పూజలు హోమాలు నిర్వహించే యాగశాల ఎంతో పవిత్రమైనది. నాలుగు రోజులపాటు ఈ యాగశాలలో హోమాలు నిర్వహిస్తూ బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమాలను ఇక్కడి నుంచే కొనసాగించనున్నారు. ఆదివారం దేవతా విగ్రహాలతో శోభ యాత్రను నిర్వహించేందుకు రంగసాయిపేట బొడ్రాయి ఉత్సవ కమిటీ తోపాటు వేద పండితులు కమిటీ సభ్యులు అన్ని వర్గాల ప్రజలు తగిన ఏర్పాటు చేస్తున్నారు.



## కర్కాలలో మహిళలకు చీరల పంపిణీ

తొర్రూరు, ఫిబ్రవరి 10, వాయిస్ టుడే: మండలంలోని కర్కాల గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఝాన్సీ రాజేందర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఆడపడుచులకు కానుకగా చీరలను పంపిణీ చేశారు. చీరలను కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ లు కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్కాల గ్రామ ప్రజలకు దుర్గాదేవి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, దుర్గామాత పండగ సందర్భంగా ఆడపడుచు కానుకగా ఝాన్సీ రెడ్డి రాజేందర్ రెడ్డి చీరల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎర్ర వెంకటరెడ్డి, నాయకులు గంజి దేవేందర్ రెడ్డి, నకరికంటి కొమురయ్య, ఎడ్ల వెంకటరెడ్డి,సేగ్యం రామ్మూర్తి, ఎర్ర మల్లారెడ్డి, నాగయ్య,ఎర్ర హరీష్ రెడ్డి,సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సొంత అక్కపై గొడ్డలితో హత్య ప్రయత్నం

తొర్రూర్ , ఫిబ్రవరి 10, వాయిస్ టుడే : మండలం మాటేడు గ్రామాని కి చెందిన మహంకాళి వెంకన్న తండ్రి పేరు బిక్షం వయస్సు 45 సంవత్సరాలు అను అతడు తన సొంత అక్క దూడపాక ఉప్పలమ్మ ను తేది:-06-ఫిబ్రవరి-2024 నాడు సాయంత్రం మద్యం సేవించ డానికి డబ్బులు,అడిగితే ఇవ్వనందుకు మాటు వేసి మాటేడు ఎస్ సి కాలని అంబేద్కర్ బొమ్మ వద్ద గొడ్డలి తో మెడ పై నరికి హత్య ప్రయత్నం చేసిన మహంకాళి వెంకన్న ను ఈ రోజు అరెస్టు చేసి రిమాండ్ చేయడం జరిగింది. రీగార్డ్స్ ఎస్ ఐ-తొర్రూర్, తెలిపారు .



## ఫిష్ ఫుడ్ కియాస్కో సెంటర్‌ను సందర్శించిన డిఎఫ్ఓ అల్లు నాగమణి

తొర్రూరు ఫిబ్రవరి 10, వాయిస్ టుడే : మండల కేంద్రం లో ఉన్నటువంటి ఫిష్ ఫుడ్ కియోస్క్ సెంటర్ ను సందర్శించిన మహబూబాబాద్ జిల్లా మత్స్య శాఖ డీఎఫ్ఓ అల్లు నాగమణి, జిల్లా చీఫ్ ప్రమోటార్ కొత్తూరు రమేష్, ముదిరాజ్ సెంటర్ ను నిర్వహిస్తున్న గుర్తురు గ్రామానికి చెందినటువంటి మత్స్య పారిశ్రామిక సహకార సంఘ అధ్యక్షులు పిల్లి నాగరాజు, ను అభినందించారు, డిఎఫ్ఓ అల్లునాగమణి ,మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాలుగా డివిజన్ కేంద్రంలో చేపల వంటకాలు నిర్వహిస్తూ జీవనోపాధి పొందుతున్న నాగరాజు,లా ప్రతి ఒక్కరూ ఆర్థిక లాభాలు పొందే అవకాశం ఉందని తెలిపారు, చేపలు అన్ని సీజన్లో దొరుకుతాయి వాటిలో ముఖ్యంగా విటమిన్లు ఉండడంవల్ల ఆరోగ్యానికి శ్రేయస్కరమ నీ చేపలను తినడం వల్ల మేలు జరుగుతుందని , ఇలాంటివి ఫిష్ ఫుడ్ కియోస్క్ సెంటర్లోనే తినాలని తెలిపారు

## రాజ్యాంగం,చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి



సూర్యాపేట, ఫిబ్రవరి 10(వాయిస్ టుడే ప్రతినిధి) రాజ్యాంగం,చట్టాలపై ప్రజలందరూ అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రూపొందించిన 2024 నూతన సంవత్సర డైరీని శనివారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు రాజ్యాంగంలో పొందుపరచబడిన చట్టాలు, హక్కుల గురించి కెవిపిఎస్ రూపొందించిన డైరీలో ముద్రించి అందరికీ అందజేయడం అభినందనీయమన్నారు. రాజ్యాంగంలో కల్పించబడిన హక్కులు, చట్టాలపై ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సమాజంలో వస్తున్న రుగ్మతలను సామాజిక చైతన్య స్ఫూర్తితో పారదోలాలని అన్నారు. ఈ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి టీఎస్జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దున్న శ్యామ్ టీఎస్జీవోస్ నాయకులు నరహరి పట్నం జిల్లా కన్వీనర్ జె.నరసింహారావు జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి కెవిపిఎస్ జిల్లా నాయకులు చినపంగి నరసయ్య టేకుల సుధాకర్ పాల్వాయి కవిత పాల్గొన్నారు.

# కృష్ణ జలాల పరిరక్షణకు కాంగ్రెస్‌పై పోరాటం చేయాలి

### మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



హుజుర్ నగర్, ఫిబ్రవరి 10 (వాయిస్ టుడే ప్రతినిధి ): ఉమ్మడి జిల్లా రైతులకు నష్టం కలిగించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా నది ప్రాజెక్ట్ లన్నింటిని కెఆర్ ఏంభీ కి అప్పగించి సాగర్ ఆయకట్టు రైతులను మోసం చేసిందని హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే బి.అర్.యస్ పార్టీ నియోజక ఇంచార్జ్ శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని బి.అర్.యస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ చంటి క్రాంతి కిరణ్ కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత పద్ధతివలన కృష్ణా ప్రాజెక్ట్ లు కేంద్రం పరిధిలోకి వెళ్ళాయని, వాటిని సాధించుకునే క్రమంలో కెసిఆర్ తో కలిసి పార్టీ నాయకులు , సాగర్ ఆయకట్టు రైతాంగం పోరాడాలి అని అన్నారు.

రానున్న కాలంలో పార్టీ ని బలోపేతం చేసే విధంగా ప్రక్షాళన ఉంటున్నదని, ఉద్యమ కారులకు, పార్టీ సీనియర్ నాయకులు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు. కార్యకర్తలు అధైర్య పడకుండా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బి.అర్.యస్ కార్యకర్తలపై దాడికి పాల్పడే విధంగా వారి నాయకులను ప్రోత్సహిస్తున్నదనీ ... కార్యకర్తలు మనో ధైర్యంతో ఉండాలని... ప్రజలలో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత ఏర్పడిందని అన్నారు. రానున్న పార్లమెంట్ మరియు స్థానిక సంస్థల ఎన్నికలలో బి. అర్.యస్ పార్టీ విజయం సాధిస్తున్నదని అన్నారు.

ఈనెల 13 న కెసిఆర్ అధ్యక్షతన జరిగే చలో నల్లగొండ బహిరంగ సభ ను విజయవంతం చేయవలసినదిగా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం చలో నల్లగొండ పోస్టర్ ను ఆవిష్కరించారు. నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ.. నాడు నీళ్ళ కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం లో మళ్లీ నీళ్ళ కోసం పోరాటం చేయాల్సిన పరిస్థితులు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిందని.రాష్ట్రం పచ్చగా సుభిక్షంగా ఉంటే కాంగ్రెస్ వాళ్లకు నచ్చడం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ 6 గ్యారంటీ ల అమలు తీర్చే పరిస్థితిలో లేదని అన్నారు. నల్లగొండ సభను విజయవంతం చేయవలసినదిగా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లు ,జెడ్పీటీసీ లు, సర్పంచ్, ఎంపీటీసీ లు , కౌన్సిలర్లు, మండల పార్టీ అధ్యక్షులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## ఆకట్టుకున్న వెజిటబుల్ దినోత్సవ వేడుకలు

కోదాడ /నడిగూడెం: ఫిబ్రవరి 10(వాయిస్ టుడే ప్రతినిధి.). నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో శనివారం నిర్వహించిన వెజిటబుల్ దినోత్సవ వేడుకలు ఆకట్టుకున్నాయి. అన్ని రకాల కూరగాయలు ఆకుకూరలతో విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. కూరగాయలతో ఉపయోగాలు కలిగే లాభాలు ఏఏ కూరగాయలలో ఎలాంటి విటమిన్లు, ప్రోటీన్లు, పోషకాలు ఉంటాయో విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులచే కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేసి కూరగాయలు కొనుగోలు అమ్మకాలపై విద్యార్థులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బుస్సా సులోచన మాట్లాడుతూ మంచి పోషక విలువలు ఉన్న కూరగాయలతో ఆరోగ్యవంతంగా జీవించవచ్చని అన్నారు. శాఖాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు అన్నారు. ఆకుకూరలు కూరగాయలపై విద్యార్థులకు సంపూర్ణ అవగాహన ఏర్పరిచేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. కూరగాయలు, చార్టులతో నిర్వహించిన ప్రదర్శన విద్యార్థులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమ్య ,రజియా ,లక్ష్మి ,వైదేహి ,హనీఫా, మల్లికా, ఉష ,మల్లిక, వీరయ్య ,సైదులు, హర్ష, పాల్గొన్నారు . ఆంగ్ల అక్షరాలతో వెజిటబుల్ డే అని కూరగాయలతో పేర్చిన తీరు ఆకట్టుకుంది.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### DM & HO డాక్టర్ కోటాచలం



హుజుర్ నగర్,ఫిబ్రవరి 10 (వాయిస్ టుడే ప్రతినిధి ) సీజనల్ వ్యాధుల పట్ల జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం తెలియజేశారు. స్థానిక ప్రాంతీయ వైద్యశాల ఆవరణలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ. సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ నియోజకవర్గం గరిడేపల్లి మండలం సర్వారం గ్రామంలో ఇటీవల జ్వరాలతో బాధపడుతున్న వారి రక్త నమోనాలను టీ హబ్ సూర్యాపేట ల్యాబ్ నందు పరీక్షించగా 17 మంది దోమల ద్వారా వ్యాప్తి చెందే డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్నట్టు గుర్తించి సుమారు వారం రోజులు వారికి చికిత్స అందించగా వారంతా కోలుకున్నట్లు మీడియాకు తెలిపారు సర్వారం గ్రామంలో పారిశుద్ధ్యం లోపించిందని సత్వరం చర్యలు తీసుకోవాల్సిందిగా సంబందింత శాఖా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. నీరు నిల్వ ప్రాంతాల్లో దోమలు ఆవాసాన్ని ఏర్పరచుకొని దోమలు గుడ్లు పెట్టి తద్వారా డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి వ్యాధులు ప్రబలి ప్రజలు రోగాల బారి పడుతున్నారని ప్రజలు సీజనల్ రోగాల పట్ల అప్రమత్తంగా ఉండి ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించేందుకు గ్రామ గ్రామాన పంచాయతీరాజ్ మరియు మున్సిపల్ శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ మరియు డ్రై డే, దోమల నిర్మూలన కార్యక్రమాలను జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంజయ్య గౌడ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, ఇందిరాల రామకృష్ణ పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రత ప్రతి ఒక్కరి భాధ్యత

### -వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య



మునగాల ఫిబ్రవరి 10 (వాయిస్ టుడే ) గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యములు కావాలని వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య అన్నారు. శనివారం మండలంలో తాడ్వాయి గ్రామ పంచాయతీలో నిర్వహించిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. పలు వీధులను పరిశీలించి మురుగు కాల్వలు, వీధులు శుభ్రంగా ఉండేలా చుడాలని అధికారులను ఆదేశించారు. రానున్న వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## ప్రజా వ్యతిరేక బడ్జెట్....

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు



సూర్యాపేట: ఫిబ్రవరి10 (వాయిస్ టుడే ప్రతినిధి) అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల వ్యతిరేక బడ్జెట్ అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెల్లి సైదులు పేర్కొన్నారు. గ్రామీణ పేదలవిద్య,వైద్యానికి, వారి సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. పేదల సొంత ఇంటి కలయిన ఇంటి నిర్మాణానికి కేటాయింపులు సరిగా లేవు అన్నారు.పేదరికనిర్మూలన రాష్ట్ర ప్రభుత్వం తీసుకోబోయే చర్యలుగురించి స్పష్టంగా పేర్కొనలేదన్నారు. బడ్జెట్ కేటాయింపులు కొన్ని వర్గాలకు మాత్రమే అధిక ప్రాధాన్యత ఇచ్చారు తప్ప అన్ని వర్గాలను పూర్తిస్థాయిలో విస్మరించే విధంగా బడ్జెట్ రూపొందించారనివిమర్శించారు.ఇది ముమ్మాటికి ప్రజా వ్యతిరేక బడ్జెట్ అన్నారు.

## బడ్జెట్‌లో అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



సూర్యాపేట: ఫిబ్రవరి 10(వాయిస్ టుడే ప్రతినిధి). అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ లో అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు లాగా కేటాయింపులే కాకుండావాటిని క్రమ పద్ధతిలో ఖర్చు చేయాలన్నారు. అంకెల గారడి కాకుండా అన్ని వర్గాలకు బడ్జెట్ లో ప్రాధాన్యత క్రమంలో కేటాయింపులు చేయాలన్నారు. రైతులకు కొంతఊరట కల్పించిన,భవిష్యత్తులో రైతుబంధు కు నిధులు ఏ విధంగా సమకూరుస్తారో బడ్జెట్ స్పష్టత ఇవ్వలేదన్నారు.బడ్జెట్ లో పేద, మధ్యతరగతి ప్రజలకుఅధిక ప్రాధాన్యత ఇవ్వకపోవడం సరికాదన్నారు. ఈ బడ్జెట్ మిశ్రమ ఫలితాలు ఇస్తుంది తప్ప పూర్తిస్థాయిలో మెజార్టీ ప్రజలకు ఉపయోగం లేదన్నారు.

## మర్చిపోయారా?మనసు రాలేదా? పర్యావరణానికి బడ్జెట్లో నిధులు ఏవి?

### ప్రశ్నించిన " ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ "



మునగాల ఫిబ్రవరి 10 (వాయిస్ టుడే ) గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యములు కావాలని వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య అన్నారు. శనివారం మండలంలో తాడ్వాయి గ్రామ పంచాయతీలో నిర్వహించిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. పలు వీధులను పరిశీలించి మురుగు కాల్వలు, వీధులు శుభ్రంగా ఉండేలా చుడాలని అధికారులను ఆదేశించారు. రానున్న వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## జూలూరుపాడు లో సిండికేట్ దందా



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి10) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు లో సిండికేట్ దందా జోరుగా కొనసాగుతుంది జూలూరుపాడుకు రెండు కిలోమీటర్ దూరంలో రెండు వైన్ షాపులు సిండికేట్ గా ఏర్పడి కస్టమర్లకు మందు అమ్మకుండా%ooo ంశ్రీఅ% రెండు షాపులు పేరుకు రెండు బోర్డు తొలగించుకొని ముందు భాగంలో ఉన్న వైన్స్ కి తాళం వేసి వైన్ షాపుల్లో మందు అమ్మకుండా షాపు వెనుకవైపు నుంచి మందును బెల్ట్ షాపులకు అధిక ధరలకు అమ్ముతున్నారు కస్టమర్లు ఇదేమిటి అని అడిగితే మందు అయిపోయింది ఏం చేయమంటావ్ అని సమాధానం చెబుతున్నారు ఎక్సైజ్ అధికారులకి రాజకీయ నాయకులకి పలువురికి ముడుపులు చెందుతున్నాయని అందుకోసం ఇలా చేస్తున్నారని పలువురు అభిప్రాయ పడుతున్నారు జూలూరుపాడుకు రెండు కిలోమీటర్ల దూరంలో రెండు వైన్ షాపులు ఉండటం వలన యువకులు తాగి వ్యక్తిగత కక్షలు ఉన్నవారు ఘర్షణపడి ప్రాణాలు పోయే పరిస్థితి ఉంటుందని అనుకుంటున్నారు అనుమతి లేకుండా రెండు పాకలు ఏర్పరచుకొని సిట్టింగ్లు పెట్టుకున్నారు ఇట్లా పెట్టడం వల్ల యువకులు తాగి ఘర్షణలు పడుతున్నారని అనుమతి లేని సిట్టింగ్లు తీసేసి బెల్ట్ షాపులకు మందు అమ్మకుండా పై అధికారులు స్పందించి ఈ షాపు యజమానులపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు ఇన్ లీగల్ కొనసాగుతున్న బెల్ట్ షాపుకు తరలిస్తున్న మందును అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# రాములోరి పెళ్లికి గోటి తలంబ్రాలు

అశ్వాపురం, ఫిబ్రవరి 10:(వాయిస్ టుడే) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని కాల్వ బజార్ నందు గల షిరిడి సాయిబాబా ఆలయంలో భద్రాచలంలో జరిగే శ్రీరామనవమి సందర్భంగా గోటి తలంబ్రాలు ఒలిచే కార్యక్రమాన్ని శనివారం ఎంపీపీ ముత్తినేని సుజాత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త నల్లగట్ల సత్య ప్రకాష్ మాట్లాడుతూ గోటి తలంబ్రాలు మహిళలు ఒలిసే కార్యక్రమం ప్రతిరోజు సాయిబాబా మందిరంలో సాయంత్రం 6:00 నుండి 7 గంటల వరకు నెల రోజులు జరుగుతాయని, హెూలీ పండుగ రోజున మహిళలు గోటి తో ఓలసిన తలంబ్రాలను పాదయాత్రతో బయలుదేరి భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర ఆలయంలో అందజేయడం జరుగుతుందని అన్నారు.

వీటిని శ్రీరామనవమి రోజున రామయ్య సీతమ్మ తలంబ్రాలు తో కలిపి తలంబ్రాలు తయారు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ భక్తులు జ్యోతి, నాగరత్నం, ప్రమీల, సుమ, ప్రేమలత, వెంకమ్మ, మీనా, రాములమ్మ, నానమ్మ పాల్గొన్నారు.






## రోడ్డు భద్రతా నియమాలను పటిద్దాం - రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం...

### - జిల్లా ఆర్టిఓ డా వాణి...

కామారెడ్డి బ్యూరో పిబ్రవరి10 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలోని ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్ లో శనివారం ఉదయం 10 గంటలకు "జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత నియమాల గురించి అవగాహనతో పాటు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్టిఓ డా వాణి మాట్లాడుతూ.. ప్రతి వాహన దారుడు ఇంటి నుండి బయటకు వెళ్ళేటప్పుడు తప్పని సరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, బయటకు వెళ్ళిన తన కోసం కుటుంబ సభ్యులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటరన్న విషయాన్ని వాహన దారులు గుర్తించాలని, అనుకొని ప్రమాదాల వల్ల కుటుంబాలు ఇంటి పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని కావున వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు.ప్రతి వాహన దారుడు తప్పకుండా హెల్మెట్, షీట్ బెల్ట్ ధరించాలని , అతి వేగం, ర్యాష్ డ్రైవింగ్, మద్యం త్రాగి డ్రైవింగ్ చేయటం, మొబైల్స్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయటం వంటివి చేయవద్దని,రాంగ్ రూట్ లో వాహనాలు నడుపవద్దని ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ ,రోడ్ భద్రత నియమాలు పాటించాలి అన్నారు. దీనిలో బాగంగా 40 మంది రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చే. రక్త దానం చేసిన వారికి డిఎస్పి శ్రీనివాసులు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రములో ఆర్డిఓ ప్రభాకర్ ,యెల్లారెడ్డి సిఐ రవీంధర్ , యెల్లారెడ్డి ఎంఆర్ఓ డా. ఉప్పేంధర్, యెల్లారెడ్డి యస్ఐ బొజ్జా మహేష్, ఎంవిఐలు. రెడ్ క్రాస్ టీం మెంబెర్స్, పోలీసు సిబ్బంది, ఆటో యూనియన్, లారీ యూనియన్ కార్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణ భూమి పూజకు రావాలని బండి సంజయ్‌కి ఆహ్వానం



చిగురుమామిడి (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ఆదివారం జరగబోయే ఆలయ పునర్నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి రావాలని కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ ను కరీంనగర్ లో కొండాపూర్ గ్రామ గౌడ కులస్తులు కలిసి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పైడిపల్లి శ్రీనివాస్, బుర్ర తిరుపతి, గుడాల సంపతి, మార్క రాజ్ కుమార్, పైడిపల్లి మల్లేశం, తోడేటి శ్రీనివాస్, గౌడ సంఘం పెద్దలు కలవడం జరిగింది.

## జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో సత్తాచాటిన హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 10 2024 (వాయిస్ టుడే) : హైదరాబాద్ లోని గచ్చి బౌలి స్టేడియం గ్రౌండ్ లో ఈనెల 9న జరిగిన ఐదవ జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో బెల్లంపల్లి పట్టణానికి చెందిన ఏ ఆర్ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ పూదరి సమ్మయ్య సత్తచాటారు 45 ఏళ్ల విభాగం లో జరిగిన డిస్కస్ త్రో లో పాల్గొని అత్యంత ప్రతిభ కనపర్చి బ్రాంజ్ మెడల్ సాధించారు అంతే కాకుండా షాట్ పుట్ లో 4 వ స్థానం సాధించారు. ఈ మేరకు శనివారం మంచిర్యాల డీ సీ పీ సుదీర్ రామ్ నాథ్ కేకన్ తన కార్యాలయం లో సమ్మయ్య ను అభినందించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ నిత్యం పోలీసులు పని వత్తిడి తో ఉండే ఈ రోజుల్లో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని క్రీడా స్ఫూర్తి ని చాటి తృతీయ బహుమతి సాధించడం గొప్ప విషయ మాన్నారు. బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న సమ్మయ్య మొదటి నుంచి క్రీడల్లో రాణిస్తూ పోలీసు శాఖ కు జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి పోటీల్లో అలుపెరుగని గెలుపు తో ముందుకు సాగడం గర్వ కారణ మన్నరు.జాతీయ స్థాయి డిస్కస్ త్రో పోటీల్లో పాల్గొని తన సత్తా చాటి మూడో బహుమతిసాధించడం అభినందనీయ అన్నారు.ఈకార్యక్రమంలో బెల్లంపల్లి,రామగుండం ఏ ఆర్ ఎం టీ వో లు శ్రీనివాస్, విష్ణు, బెల్లంపల్లి ఏసిపి పంతాటి సదయ్య, ఏఆర్ ఏ సీ పీ మల్లికార్జున్, బెల్లంపల్లి వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్ దేవయ్య, ఎస్సై లు ప్రవీణ్ కుమార్, రమేష్ సమ్మయ్య ను బెల్లంపల్లి లో అభినందించారు.



## సిఎంఆర్ ఎల్ ఓ సి నాలుగు లక్షలు అందజేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 10 2024 (వాయిస్ టుడే) : శనివారం పెర్కపల్లి గ్రామానికి చెందిన సింగతి మల్లేష్ నిమ్స్ హాస్పిటల్ లో హార్ట్ సర్జరీ కావడముతో బెల్లంపల్లి మాజీ మార్కెట్ చైర్మెన్ కారుకూరి రాంచేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సింగతి సత్యనారాయణల దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి తో మాట్లాడి 4 లక్షల రూపాయలు సిఎంఆర్ ఎల్ఓసి ఇవ్వడం జరిగింది సిఎంఆర్ ఎల్ఓసి ని నిమ్స్ హాస్పిటల్ హైదరాబాద్ కి వెళ్లి కుటుంబానికి అందచేసిన పెర్కపల్లి మాజీ ఉప సర్పంచ్ బోలిశెట్టి సుధాకర్, కాంగ్రెస్ నాయకులు బాకం అంజయ్య, సింగతి మల్లేష్ కుటుంబానికి సిఎంఆర్ ఎల్ఓసి రావడానికి సహాయం చేసిన కారుకూరి రాంచేందర్ కి సింగతి సత్యనారాయణ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు....

## ఎన్నికల ప్రక్రియలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైనది: జిల్లా కలెక్టర్

కుమ్రంభీంఆసిఫాబాద్,ఫిబ్రవరి10,వాయిస్ టుడే : వచ్చే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణుతో కలిసి సెక్టోరియల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో సెక్టోరియల్ అధికారుల పాత్ర ఎంతో కీలకమైనదని, విధులు కేటాయించబడిన అధికారులు భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి సమర్థవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. సెక్టోరియల్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని, ఆయా పోలింగ్ కేంద్రాలలో కల్పించవలసిన సౌకర్యాలపై కార్యచరణ రూపొందించాలని, సహాయక పోలింగ్ కేంద్రాలు పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు, సిబ్బంది సంఖ్య పెరుగుతుందని, వారి సమన్వయంతో విధులు నిర్వహించాలని తెలిపారు. అధికారులకు కేటాయించిన రూట్ మ్యాప్ లను పాటించాలని, తహసిల్దార్లు, కార్యదర్శుల



సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈవీఎంలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ రోజున ఈవీఎం సమస్య తలెత్తితే పోలింగ్ ప్రక్రియలో అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లపై పర్యవేక్షించాలని, పోలింగ్ రోజున ముందస్తుగా మాక్ పోలింగ్ నిర్వహించాలని, అధికారులు తమకు కేటాయించిన విధులను చిత్తశుద్ధితో నిర్వర్తించాలని తెలిపారు. 17 సి డైరీ పై అవగాహన కలిగి ఉండాలని, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర ఎన్నికల సంబంధిత అధికారుల సమన్వయంతో ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా నిర్వహించేలా కృషి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, సెక్టోరియల్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో విద్యారంగానికి స్వల్పంగా పెరిగిన ప్రాధాన్యత: టిఎస్ యుటిఎఫ్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను గురువారం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయింపులు గతం కంటే పెరగడాన్ని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పక్షాన ఆహ్వానిస్తున్నాము. 275891 కోట్ల బడ్జెట్ లో 21389 కోట్లు విద్యారంగానికి కేటాయించారు. ఇది 7.75%. గత సంవత్సరం 6.7% మాత్రమే కేటాయించారు. పాఠశాల విద్యకు 17931.42 కోట్లు (గత సం. 16092 కోట్లు) ఉన్నత విద్యకు 2959.10 కోట్లు ( 3001 కోట్లు).

సాంకేతిక విద్యకు 487.64 కోట్లు కేటాయించారు. మొత్తంగా విద్యారంగానికి కేటాయింపులు పెరిగినప్పటికీ కాంగ్రెస్ మానిఫెస్టోలో పేర్కొన్నట్లుగా 15% కెటాయించలేకపోయారు. అయితే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ గురుకుల విద్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణానికి నిధులు కెటాయించటం హర్షణీయం. మెగా డియస్సీ నిర్వహించాలని, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు, అన్ని పాఠశాలల్లో డిజిటల్ క్లాస్‌రూమ్‌లు ఏర్పాటు చేస్తామని నిర్ణయించటం ముదావహం. ప్రతి మండలంలో అత్యాధునిక సౌకర్యాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు రూ.500 కోట్లు ప్రతిపాదించారు. అయితే ఈ పాఠశాలలు మండలానికి ఒకటి కాకుండా జనాభా ప్రాతిపదికన అవసరమైనచోట అదనంగా ఏర్పాటు చేయాలని. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాలలనే పబ్లిక్ స్కూల్స్ గా మార్చి అభివృద్ధి చేయాలని సూచిస్తున్నాము.

## ప్రజాహిత అంశాలకు బడ్జెట్ కేటాయింపు జరపడం హర్షణీయం

- కేటాయింపులతోనే సరిపెడితే సరిపోదు
- సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా



భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : ప్రజల ఆశలు, ఆకాంక్షలు అనుగుణంగానే రాష్ట్ర బడ్జెట్ లో కేటాయింపులు జరిగాయని, ప్రజాహిత అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం హార్షనీయమని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన స్పందిస్తూ విద్య, వైద్యం, గృహవసతి విద్యుత్ వంటి ప్రధాన అంశాలకు పెద్ద మొత్తంలో కేటాయింపులు జరిపారని అన్నారు. ప్రజా పాలన అందిస్తారని నమ్మకంతోనే ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టారని ఆ నమ్మకానికి అనుగుణంగా కేటాయింపులు జరిపినప్పటికీ నిధుల విడుదలలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. టీఎస్ పిఎస్సీ కి రూ.40 కోట్లు కేటాయించడం నిరుద్యోగులకు కొంత ఊరట కలిగించే అంశం అని అన్నారు. వ్యవసాయ రంగానికి మరిన్ని నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని, కేవలం రూ.19 వేల కోట్లతోనే రైతు భరోసా ఇతర రైతు సంక్షేమ కార్యక్రమాలు, సబ్సిడీలు ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీల అమలు మాత్రమే సర్వరోగ నివారణ కాదని, ఇతర అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని అన్నారు. బడ్జెట్ లోని అంశాలు, ప్రభుత్వ ఎన్నికల మేనిఫెస్టోని హామీలను అమలు చేసేందుకు కేంద్రం నుంచి రావాల్సిన అన్ని రకాల నిధులు, వాటాలు రాబట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని సూచించారు.




## దోమకొండ ఎస్సైగా చిందం గణేష్

దోమకొండ ఫిబ్రవరి 10 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లా దోమకొండ ఎస్సైగా చిందం గణేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఎల్లారెడ్డి ఎస్ఐ గా పనిచేసిన ఆయన దోమకొండ కు ఎస్సైగా బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన మురళి భదిలి పై వెళ్లారు.

## పుకార్లు నమ్మవద్దు: సీఐ చంద్రశేఖర్ రెడ్డి



కామారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 10 వాయిస్ టుడే: అనవసర పుకార్లు నమ్మవద్దని కామారెడ్డి సీఐ చంద్రశేఖర్ రెడ్డి పట్టణ ప్రజలకు సూచించారు. శనివారం పట్టణంలో జరిగిన ఘటనలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.కామారెడ్డి పెద్ద బజారులో ఒక ఇద్దరు వ్యక్తులు భక్కోళ్ల భూమయ్య తండ్రి పోచయ్య( 58), సంవత్సరాలు, నివాసము తాడువాయి మరియు కీసరి రాజవ్వ భర్త గంగారాం,(48)సంవత్సరాలు, నివాసం తాడ్వాయి... వీళ్లిద్దరూ తాడ్వాయిలో కూలి పని చేసుకుని జీవిస్తారు.శనివారం సాయంత్రం సుమారు నాలుగున్నర గంటల సమయంలో దారి మరిచిపోయి కామారెడ్డి పెద్ద బజారుకు వెళ్లి అక్కడ తాడువాయి కి వెళ్లే మార్గం గురించి అడగగా, ఈ లోపు పిల్లల్ని ఎత్తుకెళ్లడానికి వచ్చినారని చుట్టూ ఉన్న జనాలు గుమ్మిగుడి, పోలీస్ వారికి సమాచారం ఇవ్వగావారిని తీసుకొచ్చి విచారణ చేయగా వీరు కూలీ పని చేసుకుని జీవించేవాళ్లే, వీరు పిల్లలు ఎత్తుకోనీ పోయేవాళ్ళు కాదన్నారు. జనాలు ఎవరు కూడా భయభ్రాంతులకు గురి కావలసిన అవసరం లేదని సూచించారు. గత నాలుగు ఐదు రోజుల నుండి చుట్టుపక్కల పట్టణాలలో చిన్నపిల్లలు ఎత్తుకు వెళ్లే ముఠాలు తిరుగుతున్నాయని పుకార్లు నడుస్తున్నాయి, ప్రజలు ఎవరు అలాంటి పుకార్లు నమ్మవద్దని, ఏ చిన్న అనుమానం వచ్చినా వెంటనే (Dial 100)కు కాల్ చేసి పోలీసు సమాచారం ఇవ్వలని కొరారు.



## దేశ సేవలో సైనికుల పాత్ర కీలకం

ఖానాపూర్ వాయిస్ టుడే ప్రతినిధి: నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంలో దేశ సేవలో సైనికుల పాత్ర కీలకమని మండలంలోని గ్రామ ప్రముఖులు అన్నారు. ఆ గ్రామానికి చెందిన అడ్వాలా నగేష్ ఇండియన్ ఆర్మీలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేశారు. దీంతో శనివారం సాయంత్రం మస్కాపూర్ గ్రామంలోని జడ్పీ పాఠశాల ఆవరణలో ఏ.నగేషను ఆ గ్రామ ప్రముఖులు, ప్రజలు శాలువా కప్పి సన్మానించారు. నగేష్ గత 24 సంవత్సరాలుగా ఇండియన్ ఆర్మీలో పనిచేస్తూ దేశానికి మంచి సేవలు అందించాలని వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
ఆదివారం, 11 ఫిబ్రవరి, 2024



## పివిటిజి లకు మెరుగైన వైద్య సేవలు అందించాలి: జిల్లా కలెక్టర్

కుమ్రంభీంఆసిఫాబాద్,ఫిబ్రవరి 10,వాయిస్ టుడే : జిల్లాలోని పి వి టి జి లకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శనివారం రోజున కొమురం భీం ఆసిఫాబాద్ కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో పివిటీజీలకు అందించే వైద్య సేవలపై ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పి వి టి జి లకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి జన్ మన్ పథకం కింద పి.వి.టి.జి లకు వైద్య సేవలు అందించేందుకు ఒప్పంద పద్ధతిన వైద్యాధికారులు, పారామెడికల్ సిబ్బంది, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లను నియమించడం జరిగిందని, జిల్లాలోని మారుమూల పి వి టి జి గ్రామాలకు వైద్య సేవలు అందించేందుకు మొబైల్ హెల్త్ వాహనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ వాహనం ప్రతి రోజు ఉదయం 8 గంటలకు ఆయా గ్రామాలలో ఉండి వైద్య సేవలు అందించేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించుకొని ఆ ప్రకారంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పి.వి.టి.జి లతో మమేకమై మర్యాదగా ప్రవర్తిస్తూ వైద్య సేవల పై వారికి అవగాహన కల్పించాలని, గ్రామాలలోని ప్రతి పి వి టి జి కుటుంబాన్ని సందర్శించి ఆరోగ్య సమస్యలపై వివరాలు తెలుసుకోవాలని, అవసరమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం, ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## కేసుల సత్వర పరిష్కారానికి కోర్టు డ్యూటీ అధికారులు బాధ్యతగా పనిచేయాలి : ఎస్పీ రోహిత్ రాజు

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి10) జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గారు జిల్లా పోలీసు విభాగంలో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ అధికారులతో సమావేశం అయ్యారు.ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఎస్పీ గారు మాట్లాడాడుతూ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోర్టు డ్యూటీ అధికారులకు సూచించారు. న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చేలా భాద్యతగా తమ విధులను నిర్వర్తించాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేస్తూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేసారు.ప్రస్తుతం కోర్టు డ్యూటీ అధికారులకు విధులలో ఎదురవుతున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి,సిఐ వెంకటేశ్వర్లు,మణుగూరు సీఐ రమాకాంత్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, కొత్తగూడెం 2టౌన్ సీఐ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల సంప్రదాయాలను కాపాడుకోవాలి



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 10 2024 (వాయిస్ టుడే) : సమాజంలో ఆదివాసీలు ప్రత్యేక గుర్తింపు పొందారని సంప్రదాయాలను కాపాడుకుంటూనే పిల్లలను ఉన్నతంగా చదివించి ఆర్థిక అభివృద్ధి సాధించే విధంగా జాతి పెద్దలు అందరూ కృషి చేయాలని ఓరియెంట్ సిమెంట్ కంపెనీ గుర్తింపు సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యాపాల్ రావు (చిట్టిబాబు) అన్నారు. కాసిపేట మండలం వెంకటపుర్ గ్రామంలోని కుర్రెఘడ్ పాహుండి కుపర్ లింగు స్వామి జాతరకు ముఖ్య అతిథులుగా హాజరైన తనను డోలు వాయిద్యాల నడుమ గుడి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన దర్బారులో పాల్గొని ప్రసంగించారు ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులను మంజూరు చేసేలా కృషి చేయాలని కోరగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని వీటితో పాటు తమ నాన్న కోక్కిరాల రఘుపతి రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో సహాయ సహాయసహకారాలను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ గ్రామం నిర్మాణం అయింది అంటే మా నాన్న కృషి ఉందని గుర్తు చేశారు తమ సోదరుడు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ తో మాట్లాడి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ, జాతర ఏటా అభివృధి చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల కృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల కృష్ణ, ఆదివాసి నాయకులు మడావి వెంకటేష్, కనక రాజు, జనార్ధన్, తుడుందేబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగు, ఎంపీటీసీ పార్వతి మల్లేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కనుకుల రాకేష్, ప్రధాన కార్యదర్శి జంగిళి రమేష్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు షాకీర్, యూత్ వైస్ ప్రెసిడెంట్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## తెల్లాపూర్ చైర్ పర్సన్ మల్లేపల్లి లలితా సోమిరెడ్డి పుస్తే మెట్టెలు అందజేత



తెల్లాపూర్ (వాయిస్ టుడే ) ఫిబ్రవరి 10 : పేదింటి అమ్మాయి వివాహానికి పుస్తెమెట్టల ప్రధానం.. తెల్లాపూర్ మున్సిపాలిటీ, తెల్లాపూర్ గ్రామంలో నివాసముంటున్న బ్యాగరి వెంకటేష్ బ్యాగరీ ఎల్లమ్మ కుమార్తె వివాహ నిమిత్తము, తెల్లాపూర్ చైర్ పర్సన్ మల్లేపల్లి లలితా సోమిరెడ్డి పుస్తే మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ వైస్ చైర్మన్ బాలగోని రాములు గౌడ్ SC sell అధ్యక్షులు సాగర్ విశ్వకర్మ అధ్యక్షులు శ్రీశైలం మాజీ నీటి సంఘం అధ్యక్షులు వడ్డే నరసింహులు నరేందర్ మరియు బుల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు

# ఏరియాలోని డిపార్ట్మెంట్స్ జిఎం ఆఫీస్ నందు మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యుల సమావేశం

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి10) శనివారంన సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు దిశా నిర్దేశాలతో కొత్తగూడెం ఏరియాలోని డిపార్ట్మెంట్స్ మరియు జిఎం ఆఫీస్ నందు పనిచేయు ఉద్యోగులకు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశంను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం షాలేం రాజు మాట్లాడుతూ తేదీ.05.02.2024 నుండి 10.02.2024 వరకు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం మన కొత్తగూడెం ఏరియా నందు జరుపుకుంటున్నట్లుగా అందులో భాగంగా చివరి రోజున ఈరోజు డిపార్ట్మెంట్స్ మరియు జిఎం ఆఫీస్ నందు పనిచేయు ఉద్యోగులకు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, బొగ్గు వినియోగత పెరిగినందువలన నాణ్యతతో కూడిన బొగ్గు ఉత్పత్తిని చేసి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును రవాణా చేసి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో అధిగమించి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని మన సంస్థ, మన గని మన బాధ్యతలను వివరించే ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా మన సంస్థ యొక్క స్థితిగతులను తెలుసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ప్రతి ఒక్కరూ అంకితభావంతో సమిష్టి కృషితోనే ఇది సాధ్యమని, నాణ్యత గల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచుదాం మరియు సంస్థను ముందుకు తీసుకుపోదాం అని తెలియజేయడం జరిగింది. జిఎం ఆఫీస్ నందు పని చేయు ఉద్యోగులకు సంస్థ ఉత్పత్తిలో



ఆఫీస్ సిబ్బంది పరోక్షంగా పాలి భాగస్తులు అవుతారని మరి ముఖ్యంగా పర్సనల్ డిపార్ట్మెంట్, సివిల్ డిపార్ట్మెంట్ మరియు ఫైనాన్షియల్ డిపార్ట్మెంట్ వారిని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ సమస్యలతో వచ్చిన ఉద్యోగాలకు సానుకూలంగా స్పందించి వారి యొక్క సమస్యలను త్వరితగతిన పూర్తి చేసి వారికి ఉపయోగపడేలా ఉండాలని మరియు సమయపాలనతో ఖచ్చితమైన పని సమయాలను పాటిస్తూ వారికి కేటాయించిన విధులను నిర్వహించి సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు.

అనంతరం డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్ మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం యొక్క ఉద్దేశమును అనగా సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీ పనితనం, ఉత్పత్తి వ్యయం మరియు ఉద్యోగుల సంక్షేమ కొరకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉద్యోగులందరికీ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు ఎస్ ఓ టు జిఎం జీవీ.కోటిరెడ్డి, ఎజిఎం (ఫైనాన్స్) కే. హనా సుమలత, డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్, పర్సనల్ మేనేజర్ బి. శివ కేశవరావు, ఆర్.సి.హెచ్.పి ఇంచార్జ్ ఎస్.కే. కరిముల్లా, ఏరియా వర్క్ షాప్ ఇంచార్జ్ టి.శ్రీకాంత్, జిఎం ఆఫీస్ లోని అధికారులు మరియు ఇతర ఉద్యోగులు, సూపర్వైజర్లు మరియు అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

## పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ కార్యక్రమం

తిరుమలాయపాలెం,వాయిస్ టుడే,ఫిబ్రవరి 10: తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలోని గ్రామీణ పశు వైద్యశాలలో మండల వెటర్నరీ డాక్టర్ కె అనూష ఆధ్వర్యంలో యాంటీ రేబీస్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ గ్రామాలలోని 68 పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ను వేయడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ..కుక్క కాటు చూడటానికి ప్రమాదకరం కాకపోయినా, అది తీవ్రమైన ఇన్ఫెక్షన్లు లేదా రేబిస్కు దారి తీస్తుంది మరియు చివరికి మరణానికి దారి తీస్తుంది. కాబట్టి పెంపుడు కుక్కలకు కచ్చితంగా యాంటీ రేబిస్ ఇంజక్షన్లు వేయించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ అజ్మీర సురేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థికసాయం చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి): -ఉప్పల్ నియోజక వర్గంలోని మల్లాపూర్ డివిజన్,దుర్గానగర్ కు చెందిన నిమ్మగళ్ళ నరేష్ ఆటో నడుపు కుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ మధ్య మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని కల్పించడంతో ఆటో డ్రైవర్లు నష్టపోతు ఆర్థిక పరిస్థితి బాగోలేదని ఇబ్బంది పడుతున్న ఆటో డ్రైవర్ మరణించడంతో ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ని కలిసి తన ఆర్థిక పరిస్థితుల గురించి చెప్పగా ఆటో డ్రైవర్ నరేష్ కు తక్షణమే రూ.50,000/-వేల రూపాయలను ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఎమ్మెల్యే మాట్లడుతూ ఆటో డ్రైవర్ల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వంతో మాట్లాడి,ఆటో డ్రైవర్లకు న్యాయం జరిగేలా అసెంబ్లీలో నిరసన తెలుపుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ,ఆటో యునియన్ లీడర్ మారన్న ,విజయ్ ,భాస్కర్ తదితరులు పాల్గోన్నారు.

## గృహజ్యోతి ఉచిత విద్యుత్ దరఖాస్తు కేంద్రాన్ని సందర్శించిన తుంగతుర్తి రవి



వాయిస్ టుడే న్యూస్, ఫిబ్రవరి 10 మేడిపల్లి : శనివారం రోజు ఆరు గ్యారంటీలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు గృహజ్యోతి పథకం 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అమలులో భాగంగా పీర్జాదిగూడ ఎం ఆర్ ఓ ఆఫీస్ దగ్గర ప్రజలు చేసుకుంటున్న దరఖాస్తు కేంద్రాన్ని సందర్శించిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి. అక్కడ అధికారులు ఏర్పాటు చేసిన దరఖాస్తు స్వీకరణ కేంద్రమును పరిశీలించి అక్కడ ఉన్న ఏర్పాట్లను పరిశీలించటం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి,రంజిత్ రెడ్డి,ముదిగొండ రమేష్,పవన్ గౌడ్,నాగేష్, సురేందర్ రెడ్డి, వంగూరి పరమేష్, సోమయ్య, దేవరాజ్, చందపాషా, కరీం మరియు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ హై స్కూల్ అన్వల్ డే ప్రొగ్రామ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి




ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ నియోజకవర్గం లోని కుషాయిగుడా జిల్లా పరిషత్ హై స్కూల్ అన్వల్ డే ప్రొగ్రామ్ కి ముక్య అతిథి గా ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి సీ.ఐ మహేష్ పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా అందరికీ వార్షిక కార్యక్రమానికి స్వాగతం పలుకుతూ,నేటి బాలలే మన రాష్ట్రానికి, దేశానికి భవిష్యత్తని, అవార్డులు పొందడం వారి ప్రతిభను ప్రదర్శించడం ద్వారా పెరుగుతాయని,ఖచ్చితంగా రేపు మన ప్రియమైన దేశ పౌరులు అవుతారన్నారు.వారు గొప్ప విజయం,పేరు కీర్తి అలాగే ఉన్నత మానవ విలువలు సాధించడానికి ఎదగవచ్చున్నారని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ బాబు రెడ్డి,రమేష్ రెడ్డి ,రంగా రెడ్డి, ఎస్ ఐ భద్రయ్య ,అలాగె స్కూల్ అధ్యాపకులు ,అధ్యాపకురాలు బి ఆర్ ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి ,అనిల్ ,మహేష్ గౌడ్ ,శ్రీకాంత్ రెడ్డి ,వెంకటేష్ ,కనకయ్య ,ప్రసాద్ ,బాలాజీ ,సందీప్, లోక్ నాథ్,రాజేష్ ,కుమార స్వామి ,తిరుమల రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## బెల్లంపల్లిలో కార్డాన్సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 10 2024 (వాయిస్ టుడే) : శనివారం మంచిర్యాల్ డిసిపి ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసిపి పంతాటి సదయ్య ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలో కార్డాన్సెర్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సరైన పత్రాలు లేని 30 బైక్లను, 03 డ్రంక్ అండ్ డ్రైవ్ కేస్ లను ,20సరైన నెంబర్ ప్లేట్ లేని వెహికల్ సీజ్ చేయడం జరిగింది అలాగే వాహనదారులకు రోడ్ సేఫ్టీ పై అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ ఇన్స్పెక్టర్, బెల్లంపల్లి రూరల్ సిఐ, బెల్లంపల్లి రూరల్ ఎస్ఐ లు, బెల్లంపల్లి పట్టణ ఎస్ఐ లు, తాండూర్ సర్కిల్ ఎస్ఐలు మొత్తం 70 మంది సిబ్బందితో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

## ఏసీబీకి వలలో పట్టుబడ్డ మున్సిపల్ ఏఈ పృథ్వి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా: పాలమూరు మున్సిపల్ కి చెందిన అసిస్టెంట్ ఇంజనీర్ పృథ్వి కాంట్రాక్టర్ పిట్ల యాదయ్య అనే వ్యక్తి వద్ద 50 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. పిట్ల యాదయ్య పాల్ సాబ్ గుట్టలో చేసిన 11 లక్షల పనుల బిల్లులకు సంబంధించి మంజూరు విషయంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ పృథ్వి 50 వేల రూపాయలను డిమాండ్ చేశారు. పలుమార్లు బిల్లుల విషయంలో కార్యాలయం చుట్టూ తిరిగిన అసిస్టెంట్ ఇంజనీర్ పృథ్వి ఏమాత్రం కనికరించలేదు. 50 వేలు ఇస్తే గాని పనులు ముందు కదలవని హుకుం జారీ చేయడంతో పిట్ల యాదయ్య ఏసీబీ ని ఆశ్రయించాడు. ఇదే క్రమంలో శనివారం నాడు తను డిమాండ్ చేసిన 50 వేల రూపాయలను ఇస్తూ ఏసీబీ అధికారులకు సమాచారం ఇచ్చాడు. దీంతో ఏసీబీ డీఎస్పీ కృష్ణ గౌడ్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని అరెస్టు చేశారు.

# ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండాలి

**విద్యారంగానికి నిధులు సరిపోవు ఇంకా పెంచాలి.**

**ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శి చిన్న , ఎండీ అన్వర్.**

వాయిస్ టుడే న్యూస్, ఫిబ్రవరి 10 మేడిపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ లో విద్య కు 7.75% నిధులు మాత్రమే ఇవ్వడం సరికాదని ఈ నిధులు సరిపోవని ఇంకా పెంచాలని, అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండాలని (ఏ ఐ ఎస్ ఎఫ్) మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిన్న ఎండి అన్వర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాస్తవానికి బడ్జెట్ లో విద్యారంగానికి 30% నిధులు ఇవ్వాలని, కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో 15%నిధులు విద్యకు కేటాయిస్తామని చెప్పారని కనీసం ఆ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో 15% అయిన ఇస్తే బాగుండేదని విద్యకు నిధుల కేటాయింపు పై పునరాలోచన చేసి సవరించి 15% అయిన ఇవ్వాలని, గత బిఆర్ఎస్ పాలన వల్ల రాష్టం అప్పుల రాష్టంగా మారిందని, బడ్జెట్ లో యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాల కొసం కేటాయించిన 500కోట్లు ఏ మేరకు సరిపడావని ప్రతి యూనివర్సిటీ కి 300కోట్ల నుండి 1000కోట్ల నిధులు కేటాయించి ఉన్నత విద్య ప్రమాణాల పెంపుకు కృషి చేయాలని, కొత్తగా గురుకుల భవనాలే నిర్మాణం కాకుండా అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ హాస్టల్స్ కి కూడా





సొంత భవనాల నిర్మాణానికి కృషి చేయాలని, పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు 5500 కోట్లు ఉన్నాయని వెంటనే వాటిని విడుదల చేసి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కృషి చేసి, విద్యారంగంలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీ కి మొదట ప్రాధాన్యత ఇవ్వాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కై జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి, నిరుద్యోగులకు అండగా ఉండి వారి సంక్షేమానికి కృషి చేయాలని చిన్న, అన్వర్ డిమాండ్ చేశారు.